

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22 మార్చి 2026 14 పేజీలు

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా రంజాన్ వేడుకలు





సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో , గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించు కొని ఆనందో త్సాహాల మధ్య రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలో ఈద్ నమాజ్ ను ఆచరించారు. గత నెల రోజులపాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించి అల్లాహ్ మెప్పుకోసం చివరి రోజైన శవ్వాళ నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండగ రోజున ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాల కతీతంగా శాంతి సామరస్యం పరిణవిల్లాలని ప్రతి మనిషి లోపల మానవత్వ బీజాలు జనజీవాలు పునర్జన్మ నివ్వాలని ఒక మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం గౌరవం మర్యాద ఇచ్చిపుచ్చుకునేలా ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగించాలని అల్లాహ్‌ను ముస్లింలు ప్రార్థించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పరస్పరం పండుగ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. పరమత సహనం పాటిస్తూ మనిషి మానవత్వ కోణంలో జీవించాలని శాంతి సందేశాన్ని ముస్లిం మత గురువులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఈద్గాల వద్ద కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వివరాలు లోపలి పేజీల్లో





## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పార్టీ వీడవద్దని కోరాం

- ఆయనకు పార్టీ అండగా నిలుస్తుంది - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



సూర్య జగిత్యాల ప్రతినిధి

మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ వీడవద్దని కోరామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శని వారం జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యంలు బుజ్జగింపుల కోసం వచ్చి జీవన్ రెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏ విధమైన నిర్ణ యం తీసుకోకండి అని జీవన్ రెడ్డిని కోరాం అన్నారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా నిలబడే ఆలోచన చేస్తుందని తెలిపారు.జీవన్ రెడ్డితో చర్చించిన అంశాలను పార్టీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం అన్నారు..ఈప్రాంతా నికి జీవన్ రెడ్డి ఒక పెద్దదిక్కు అని అన్నారు. అభివృద్ధి కోసమే 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్నాం అన్నారు. జీవన్ రెడ్డి గురించి(మిగతా 8లో)

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిపై సీనియర్ల ఆగ్రహం

- ఎమ్మెల్యే తొందరపాటుతో పార్టీ కి నష్టం
- కార్యకర్తలకు దూరంగా కౌశిక్ రెడ్డి
- ఎమ్మెల్యే మారకపోతే మేమే మారుతాం
- గులాబీ నేతల రహస్య సమావేశం

సూర్య, హుజూరాబాద్/ జమ్మికుంట 8లో



## ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య

- వారం రోజుల్లోనే దంపతుల మృతి...
- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- ఐదు రోజుల క్రితం భార్య దివ్య మృతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ టూ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇటీవల ఆయన భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇంకా మరిచిపోకముందే ఈ సంఘటన కలకలం రేపింది.ఐదు రోజుల క్రితం దివ్య గన్నేరు పప్పు తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.అనంతరం దివ్య మృతదేహాన్ని స్వగ్రామమైన ఇల్లందకుంట మండలం సీతంపేటకు తరలించారు. అక్కడ ఆమె మృతికి భర్తే కారణమని ఆరోపిస్తూ బంధు వులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనల మధ్య అంత్య క్రియలు పూర్తయ్యాయిఇదిలా ఉండగా, ఐదో రోజు కార్యక్రమం కోసం అత్తగారింటికి వెళ్లిన చంద్రశేఖర్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు చూడగా ఆయన ఉరి వేసుకుని ఉండటం గమనించారు. వెంటనే జమ్మికుంట లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చంద్రశేఖర్-దివ్య దంపతులకు ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. నాలుగు రోజుల వ్యవధిలో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారుల పరి స్థితి అందరినీ కంటతడి పెట్టిస్తోంది. ఈ నెల 17న తన భార్య దివ్య ఆత్మ హత్యను భరించ లేక శనివారం ఆత్మహత్య చేసుకోవడం జరిగిం దని,తన తమ్ముడు కార్తీక్ పిర్యా దుతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 22 మార్చి 2026



## బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు

### - జగిత్యాలలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన ఏబీవీపీ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2026-27 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ శనివారం జగిత్యాల తహసిల్ చౌరస్త వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టింది అన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 26,734 కోట్లు కేటాయించడం అనేది కేవలం 7.9% నిధులు మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అని ఆరోపించారు. అధికారం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం వలె విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కేస్తూ ఫీజురియంబర్స్మెంట్



స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా పేద బడుగు బలహీన మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు లను గాలికి వదిలేసి అన్యాయం చేస్తుందని అన్నారు. గురుకుల పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారైందని మధ్యాహ్న భోజన పథకంలో అనేక రకాల అవకతవకలు జరుగుతున్నాయని తద్వారా పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. యూనివర్సిటీలలో అవసరానికి తగ్గ వసతులు బోధన బోధనేతర సిబ్బంది లేని కారణంగా కొత్త కోర్సులు రాణి కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యంతరాన వదిలేసే దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చింది. ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెనక్కి తీసుకొని విద్యా రంగానికి పెద్దపీట వేసే విధంగా అధిక ప్రాధాన్యత కేటాయిస్తూ 15% నిధులను కేటాయించాలని ఏబీవీపీ జగిత్యాల శాఖ డిమాండ్ చేశారు. అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్,జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్,నగర కార్యదర్శి రాపాక నిఖిల్, రాహుల్, కిరణ్, విశాల్, శివ, భాను,రాజు శశాంక్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పెన్షనర్లను నిరాశ పరిచింది

### - తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

రాష్ట్ర బడ్జెట్ పెన్షనర్లను నిరాశ పరిచిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రములో 2024 నుంచి రిటైరైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షనరీ బెనిఫిట్స్ ఇప్పటికే 12వేల కోట్ల రూపాయలకు చేరుకున్నదని, ఈ ఆర్థిక సంవత్సరములో మరో 5వేల కోట్లకు పెరిగే అవకాశముందన్నారు. దశలవారీగా బకాయిల చెల్లింపునకు సమ్మతించినా ఆ దిశగా



బడ్జెట్ కేటాయింపులు చేయక పోవడం శోచనీయమన్నారు. నిధుల కొరత ఉందన్న కారణంతో గ్రాట్యూటీ, కమ్యూటేషన్, జీపిఎఫ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ వంటి కీలక ఆర్థిక ప్రయోజనాలు పెండింగ్‌లో పెట్టడం తీవ్ర ఆందోళన కల్గిస్తుందన్నారు. పాత పెన్షన్ ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రకటించడం కొంత ఊరటనిచ్చిందని, అయితే నగదు రహితం ఎంత వరకు అనేదాన్ని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు,ఎం.డి. యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వెల్మల ప్రకాష్ రావు, కొయడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,ఎం.డి. ఇక్బల్, పబ్బా శివానందం, కుందేళ్ల మురళి,సయ్యద్ యూసుఫ్, రజాక్, మహిళా కార్యదర్శులు అరిగేలా విజయలక్ష్మి,బొబ్బాటి కరుణ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

### - ముఖ్యమంత్రి నిర్ణయానికి కృతజ్ఞతగా క్షీరాభిషేకం

**సూర్య కొడిమ్యాల**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడం వల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. దీని ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా, ప్రవేశాలు మరియు హాజరు శాతం కూడా పెరుగుతాయని



తెలిపారు. అలాగే గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. గోపాల్, గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, సంఘ కోశాధికారి చెలిమల జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి. భాస్కర్, ఎం. సుమన్, డి. శ్రీకాంత్, వై. శ్రీనివాస్, విక్రమ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ మండల మరియు పట్టణ కమిటీ నియామకం

**సూర్య, గొల్లపల్లి**

గొల్లపెల్లి మండల కమిటీ,పట్టణ కమిటీని, శనివారం విశ్వకర్మ సంఘ భవనంలో బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్ & ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, జేఏసీ జిల్లా ఇంచార్జి దువ్వాక శివ మహారాజ్ ఆధ్వర్యంలో మండల & పట్టణ బీసీ ఎస్సీ ఎస్టీ -జేఏసీ కమిటీనీ నియమించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ -జేఏసీ అధ్యక్షునిగా తాడురీ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా ఏనుగందుల తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా బాలే అశోక్,గొల్లపెల్లి పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షులు శతల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఏనుగందుల అశోక్, ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్‌ను నియమించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీల హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలకి సిద్ధం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కచ్చు కొమరయ్య,నరసాపురం రవీందర్, చౌటపల్లి తిరుపతి, కట్ట మహేష్, సిరికొండ తిరుపతి, పొనగంటి రాజరత్నం, మేకల ప్రేమ్, సిరికోట భూమయ్య జేరిపోతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై మహిళా కిట్టి గ్రూప్ సభ్యులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసుదన్ రెడ్డి ఆధ్వర్యంలో గణేశ్ నగర్ మహిళా కిట్టీ గ్రూప్ సభ్యులకు ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై శనివారం అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను అయిత అనిత వివరించారు. మహిళలందరూ ప్లాస్టిక్ వాడము అని, ఎవరినీ వాడనివ్వము అని ప్రమాణం చేసారు. పోస్ట్ కార్డులపై ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ రాసి ప్రభుత్వానికి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమం మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ బి.రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

- ముస్లింలకు ప్రముఖుల శుభాకాంక్షలు
- వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**సూర్య మెట్‌పల్లి**



డివిజన్ కేంద్రంతో పాటు మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాలలో ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ పరిధిలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలకు ప్రముఖులు పండగ శుభాకాంక్షలు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్,ప్రజా ప్రతినిధులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య మల్లాపూర్**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు రంజాన్(ఈద్ ఉల్ ఫితర్) పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రేగుంట గ్రామంలో ముస్లింలు ఈద్గా వద్ద నమాజ్ చేసి ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మజీద్ వద్ద ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులందరికి సేమియా పాయసము తినిపించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సాదుల్ల, చాంద్, జాఫర్, అజ్గర్, రహీమ్, సాదుల్ల, అల్లబకాస్, బషీర్, హబీబ్, సలీమ్, అసీఫ్, జైనుద్దిన్, రసీద్, షరీఫ్, షారుక్, అకూర్, సిద్దిక్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజన్ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ రెబ్బాస్

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ముస్లిం మైనారిటీలకు రంజన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెంకట్రావ్ పేట్ ఈద్గా వద్ద జరిగిన రంజన్ ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. తన వార్డుతో పాటు పట్టణ ముస్లిం సోదరులకు రంజన్ శుభాకాంక్షలు తెలుపుతూ పండగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## శోభాయమానంగా 'రంజాన్'

### - ఈద్గా, మజీదుల వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
### - అలాయ్... బలాయ్‌తో ఆత్మీయత - వేడుకల్లో ప్రజాప్రతినిధులు

**సూర్య, వేములవాడ**

ముస్లింలు పవిత్రంగా భావించే ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక అయిన రంజాన్ పండుగ వేడుకలు వేములవాడ పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే పవిత్ర స్నానాలు ఆచరించి, కొట్టబట్టలు ధరించి, ఈద్గా, మజీదులు వద్దకు చేరుకున్నారు. అనంతరం జిల్లాకు ముస్లింలు ప్రత్యేక సమాజ్ ప్రార్థనలు చేశారు. సమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకొని అలయ్ బలయ్‌లతో ఆత్మీయత కనబరచుకున్నారు. కాగా ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపార.





**- ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక రంజాన్**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రంజాన్ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకొని, ఈద్ ముబారక్ తెలిపారు. ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక రంజాన్ అని,అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. పాడి పంటలు సంవృద్ధిగా పండి, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఫుల్ కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజు,ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల కర్తవ్యం

### - జిల్లా పోలీస్ అధికారులతో మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమీక్ష
### - దర్యాప్తు నాణ్యత, 'అరైవ్ అలైవ్' అమలుపై కీలక ఆదేశాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రతాభావం కల్పించడమే లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డికి స్థానిక జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్యాప్తులో నాణ్యత,వేగవంతమైన న్యాయం అందే దిశగా పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సర్కిళ్ల వారీగా శాంతి భద్రతల పరిస్థితు లను ఐజీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది చట్టాలపై మరింత లోతైన అవగాహన పెంచుకోవాలని ఆదేశించారు. నమో దైన కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరిచి, బాధితులకు వేగవంతమైన న్యాయం అందేలా యంత్రాంగం కృషి చేయాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో '5 ఎస్' విధానంలో భాగంగా రికా ర్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.



**-గంజాయిపై ఉక్కుపాదం**
**- కమ్యూనిటీ పోలీసింగ్‌కు పెద్దపీట**



జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఐజీపీ సూచించారు. గంజాయి తదితర మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం సహా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘాను మరింత కఠినతరం చేయాలని,నేరస్థులపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు.ఇంటి నుంచి బయట కు వెళ్లిన ప్రతి వ్యక్తి తిరిగి క్షేమంగా చేరుకోవా లనే ఉన్నత లక్ష్యంతో చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చాలని ఐజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక"లో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశా రు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ నాగేంద్రచారి,సీఐలు శ్రీనివాస్,నాగేశ్వరరావు,వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, సురేష్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయంలో ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడలోని భీమేశ్వర ఆలయాన్ని మల్టీ జోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఐజీపికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ఈఓ రమాదేవి ఐజీపికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక పోలీస్ అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తుంటారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్ర స్థాయిలో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేలా ట్రాఫిక్ విభాగం ప్రత్యేక దృష్టి సారించాలనీ, ఆలయ పరిసరాల్లో గస్తీని పెంచడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ, సిరిసిల్ల డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## రమనీయం ఉమామహేశ్వర కళ్యాణం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘమా ఆధ్వర్యంలో శనివారం శ్రీ ఉమామహేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గత 33 ఏళ్లుగా నిర్విరామంగా వైబోవోపేతంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం పుణ్యాహవచనంతో ప్రారంభమై అమ్మవారి అభిషేకం, హోమం కుంకుమ పూజ కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఉమామహేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై పురవీధుల గుండా దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కళ్యాణ మహోత్సవానికి సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగా సంబరాలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష (రోజా) ముగించుకొని చంద్ర దర్శనంతో రంజాన్ పండుగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముస్లిం మత పెద్దలు ఖురాన్ చదివి వినిపించగా ముస్లిం పరస్పరం ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈద్గా వద్ద బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు క్రిష్ణ రెడ్డి, సర్పంచ్ ఎలగందుల నర్సింలు ముస్లింలతో కలిసి పండుగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు.

## విలాసాగర్ గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య బోయినపల్లి**



విలాసాగర్ గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు సామరస్యానికి నిలువెత్తు నిదర్శ నంగా విలాసాగర్ గ్రామంలో రంజాన్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనకయ్యని ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. గ్రామంలో స్నేహభావం, ఐక్యతను మరింత బలపరిచిన ఈ వేడుకలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచాయి.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**- ఎస్ ఐ పి. అనిల్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**



ఇలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గంభీరావుపేట ఎస్సై పి అనిల్ కుమార్ పట్టుకున్నారు. శనివారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మండల కేంద్రంలోని పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ సూరజ్ ను విచారించారు.ఏలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ సూరజ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

# మహిళా సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి మూలం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, తిమ్మాపూర్**

రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సాధికారత అత్యంత కీలకమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విలేజ్ ఆర్గనైజేషన్ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని, ఇప్పటికే మూడు విడతలుగా ఈ రుణాలను విజయవంతంగా పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. బడ్జెట్‌లో మహిళలకే అగ్రపీఠం మహిళలను



ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతోనే రాష్ట్ర బడ్జెట్‌లో మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన వివరించారు. పొదుపు సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కోటి మంది కోటీశ్వరులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటి మంది మహిళలను 'కోటీశ్వరులు' చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు."మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలి. ఆ దిశగా ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్హోత్ర, పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న మహేందర్, ఉప సర్పంచ్ గొట్టుముక్కుల సంపత్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీలత,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, పర్లపల్లి గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కాసర్ల సంపత్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నరసింహారెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుదారపు శ్రీనివాస్, పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధాలు, నిరంకుశత్వాలపై విరుచుకుపడిన కవులు

**- ఘనంగా కరీంనగర్‌లో ప్రపంచ కవితా దినోత్సవం**

**సూర్య కరీంనగర్ టౌన్**

అమెరికా సామ్రాజ్య వాదం పెచ్చు పెరిగిపోయిందని, భూగోళ వినాశనానికి కంకణం కట్టుకుందని, యుద్ధాలను కవ్విస్తూ పంచభూతాలను నాశనం చేస్తోందని, మానవత్వాన్ని మరిచి అమానుష్యంగా ప్రవర్తిస్తోందని, ఇజ్రాయిల్‌తో కలిపి ఇరాన్ పై దాడి చేసి, పశ్చిమాసియాను చమురు సంపదలను అతలాకుతలం చేసిందని శనివారం నాడు కోటా హైస్కూల్‌లో జరిగిన ప్రపంచ కవితా దినొత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమ నిరసనలను వ్యక్తం చేస్తూ కవిత్వాలు చదివారు. విశ్వ సాహితీ కళా వేదిక, శరత్ సాహితీ కళా స్రవంతిల సంయుక్తాధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అథిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సిహెచ్. విజయకుమార్, ప్రముఖ ఆర్కిటెక్ట్ కోల అన్నారెడ్డి, కోటా గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత డా. డి.అంజిరెడ్డి హాజరై, కవులకు ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. డా. విజయకుమార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఖండిస్తూ, సర్వమానవ సౌభాతృత్వం వెల్లి విరియాలని, ప్రజాస్వామ్య పంథాలో అన్ని దేశాలు నడవాలని, ప్రపంచ శాంతి వర్థిలాలని కోరుతు కవితను వినిపించారు. కవిసమ్మేళనానికి ప్రముఖ కవి, విశ్వసాహితీ కళా వేదిక అధ్యక్షులు వెలుమల జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు పాల్గొన్న ఈ కవిసమ్మేళనానికి శరత్ సాహితీ




కళాస్రవంతి అధ్యక్షుడు డా. సబ్బని లక్ష్మీనారాయణ, కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మలు గౌరవ అతిథులుగా హాజరై, తమ కవితలను వినిపించారు. 1999 లో మార్చి 21వ తేదీన ప్రపంచ కవితా దినోత్సవం జరపుకోవాలని యునెస్కో పిలుపునిచ్చింది. 27వ ప్రపంచ కవితా దినోత్సవం సందర్భం గొప్పదని కళావేదిక గౌరవ అధ్యక్షులు డా. సబ్బని లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కవి సమ్మేళన కార్యక్రమంలో సాహితీవేత్తలు అన్నాడి గజేందర్ రెడ్డి, డా. మిరియాల శ్రీనివాస్, కముటం రమేష్, యువ కవులు తరిగొప్పుల కుమారస్వామి, పోరండ్ల రాజేశం, కొత్తకొండ మంజుల, గుగ్గిళ్ళ జనారధనాచారి, నారాయణ రెడ్డి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు. కవిత చదివిన కవులకు శాలువాతో సత్కరించి, సర్టిఫికేట్లను నిర్వాహకులు ప్రదానం చేశారు.

# పర్యావరణ పరిరక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం రెండవ రోజు ఉదయం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గౌడ సంఘ భవనం పరిసరాలను, పనుగడ వీధి లో గల చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. అనంతరం మధ్యాహ్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపల్ మరియు మాజీ ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి




డాక్టర్ కె. మురళి వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకమని సూచించారు. ప్రతి ఒక్క వాలంటీర్ కనీసం ఐదు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం వలన ప్రజలు పశుపక్షాదులు అనారోగ్య బారిన పడి అంతరించే ప్రమాదం ఉందని పేర్కొంటూ వివిధ దేశాల మధ్యన జరుగుతున్న యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలకు పలు సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఉత్తమ పౌరునిగా ఎదిగి దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాహిల్ల శ్రావణి మహేందర్, కళాశాల మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి,ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బైరం మహేష్, నాంపల్లి శ్రీనివాస్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచి

**- ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా, పదేళ్ల విధ్వంసం తర్వాత వికాసం కలిగించేలా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఉపాధి, మౌలిక సదుపాయాలు, ఆరు గ్యారెంటీలు అమలయ్యేలా బడ్జెట్‌లో రూపొందించారని, కొత్తగా కుటుంబానికి జీవిత బీమా అందిస్తున్నామని, ఇది చాలా వరకు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఆదివారం నుండి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి శ్యామల బంధువులను శనివారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు సందర్శించి పరామర్శి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నేతలు కాజీపేట శ్రీనివాస్,మూగల రాజిరెడ్డి, నేరెళ్ళ మహేందర్, బండారి సదానందం,చల్లూరి సమ్మయ్య, నరేడ్ల వినోద్ రెడ్డి ఈసంపెల్లి రాజేందర్, కుసుమ రాజమౌళి పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈదుల్-ఫితర్ వేడుకలు

**సూర్య కరీంనగర్**



ముస్లిం ప్రజలు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను కరీంనగర్ జిల్లా అంతటా శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండే, ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాలు, మసీదులకు ప్రార్థనలు చేయడానికి వెళ్లడం కనిపించింది. సలేహ్ నగర్, చింతకుంట, వన్ టౌన్ ముందు ఈద్గా, సిరిసిల్ల బైపాస్ రోడ్డు, ఈద్గాలలో చాలా మంది ముస్లింలు ఆడంబరంగా, ఆనందంగా ప్రార్థనలు చేయడం కనిపించింది. ముస్లిం సోదరులను పలకరించడానికి అన్ని వర్గాల ప్రజలు రావడంతో పండుగ మొత్తం సామూహిక, స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. నమాజ్ కార్యక్రమం తర్వాత, చాలామంది ముస్లింలు స్వీట్లు పంచుకున్నారు. నగరంలోని ఈద్గాలలో ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) ప్రార్థనలకు సంబంధించి ట్రాఫిక్‌ను సరైన నియంత్రణకు వీలుగా ఏర్పాటు చేశారు.

## ఇంటి వద్దకే ముత్యాల తలంబ్రాలు

**సూర్య కరీంనగర్**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణమునకు ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలు టిజిఎస్ ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా మీ ఇంటి వద్దకే ఇట్టికార్యక్రమాన్ని గత పది రోజులుగా విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ తలంబ్రాలను బుకింగ్ చేసుకొని వారు కరీంనగర్ బస్టాండ్ లోని లాజిస్టిక్స్ కౌంటర్ 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుంది. కౌంటర్‌కు రానివారు 9154298561, 9154298581 నెంబర్లకు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవచ్చు. బుకింగ్ అయిన రిసిప్టును వాట్సప్ ద్వారా మీకు పంపిస్తారు అని వెంకటనారాయణ ATM(L),జి.రాజు (RME), ఎన్.అన్వేష్ (DME) ఒక ప్రకటనలో తెలిపినారు.

## పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం

**సూర్య కరీంనగర్**



పట్టణంలో పారిశుధ్య కార్మికులు అందించే సేవలు వెలకట్టలేనివని, వారు అంకిత భావంతో పనిచేస్తేనే పట్టణం ఆరోగ్యంగా,పరిశుభ్రంగా ఉంటాయని నగర 65వ డివిజన్ కార్పొరేటర్ మోసిన్ మొహియోద్దీన్ అన్నారు. శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఈద్ తోఫాలతో పాటు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోసిన్ మొహియోద్దీన్ మాట్లాడుతూ ఎండనక, వాననక పట్టణంలో శుభ్రం చేసే కార్మికుల శ్రమను గుర్తించి, వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పట్టణంలో పరిశుభ్రత వెల్లివిరియడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, ప్రజల ఆరోగ్యంలో కార్మికుల పాత్ర కీలకమని కొనియాడారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అసద్, మన్నాన్, యువత పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

**- గీతభవన్ వద్ద బడ్జెట్ ప్రతుల దహనం**

**సూర్య కరీంనగర్**




రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు విమర్శించారు. విద్యకు కేవలం 8 శాతం నిధులు కేటాయించడం తగదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత లేకపోవడం, జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేకపోవడం విద్యార్థులు, నిరుద్యోగులను నిరాశపరిచిందన్నారు. గ్రామీణ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని ఆక్షేపించారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విగ్నేష్, నాగరాజ్, వంశీ, కిషోర్, కార్తీక్, శివ, థామస్, ఆకాష్ పాల్గొన్నారు.

## మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసిన అనుమల్ల చంద్రమౌళి

**సూర్య కొత్తపల్లి**



కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ బీజేపీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అనుమల్ల మిత్ర మండలి సభ్యులు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

## - భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో రంజాన్ వేడుకలు శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువు ముఫ్తీ షాకీర్ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఖురాన్‌లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లిం పాటించాలన్నారు. పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ ప్రతి ఒక్కరూ పండుగ జరుపుకోవాలని కోరారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ముఫ్తీ షాకీర్, జామే మస్జిద్ ఈద్గా, ఖబరస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటి అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ఏక్ మినార్ మసీద్ అధ్యక్షులు జలాలుద్దీన్ అక్బర్, గఫార్, ఖాలీక్ హుస్సేన్, ఇమ్రాన్, హబీబ్, అలీశీ, సలీం, ముషు, ఆశు, జానీమియా, మక్సూద్, మురాద్ పాల్గొన్నారు.



**- శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్....**

రంజాన్ పండుగ పురస్కరించుకుని ఈద్గాలో జరుగుతున్న ప్రార్థనలకు మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోస్కుల రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ కిరణ్, నాయకులు కోయల్కార్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస పటేల్, ఎస్కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు

**సూర్య జమ్మికుంట**

ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం,దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము,స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంటతో పాటు బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వందలాది పైగా ముస్లింలు శనివారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు.దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫీత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది ఇవ్వడం సాంప్రదాయం. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఇటీవలే ఎన్నికైన బిజీగిర్ షరీఫ్ 9వ వార్డు సభ్యులు మొహమ్మద్ నయీముద్దీన్ ఈద్గా వద్ద శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్ ఈద్గా ఒదర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన పర్లపల్లి సర్పంచ్

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన స్వప్న, ఆమె భర్త మహేందర్ రెడ్డి, 1వ వార్డు సభ్యురాలు గొట్టిముక్కుల స్వరూప, 8వ వార్డు సభ్యురాలు వీరేండ్ల రజిత, 11వ వార్డు సభ్యురాలు కరివేద రవళి తోపాటు రెడ్డి సంఘం అధ్యక్షుడు గునుకుల మల్లారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పర్లపల్లి గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేయడానికి ముందు వీరికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు స్వప్న మహేందర్ రెడ్డి ప్రభృతులు చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, పర్లపల్లి ఉప సర్పంచ్ గొట్టముక్కల సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు బుదారపు శ్రీనివాస్, గోగూరు నరసింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, వరాల అనిల్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ వద్ద రాత్రి డ్యూటీ చేస్తూ లస్కర్ ఉద్యోగి మృతి

## - మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు 50లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శనివారం కెనాల్ వద్ద రాత్రి సమయంలో డ్యూటీ చేస్తూ లస్కర్ అనే ఉద్దేశం మృతి చెందిన విషాదం సంఘటన తెల్లవారుజామున చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్,మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం...చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య(55) అనే వ్యక్తి చిగురుమామిడి మండలం చిన్నములకనూర్,పీచుపల్లి గ్రామంలోని కెనాల్ కాల్వ మీద తాళ్ల అనిల్ తో కలిసి ఎప్పటిలాగే లాస్కర్ డ్యూటీ చేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా ఇద్దరు కలిసి రాత్రి అక్కడే పడుకున్నారు.తెల్లవారుజామున అనిల్ లేచి చూసేసరికి మల్లయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా గూడ తిరుపతి పొలంలోని మోటర్ నీళ్లు పోసే దగ్గర పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతుడు మల్లయ్య చిన్న కుమార్తె జంగపల్లి స్రవంతి తన తండ్రి గుండెపోటుతో గాని, ఇతర కారణాలతో గానిమృతి చెంది ఉంటాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.పేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని,ఆయనకు 50లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడమే కాకుండా,వారి కుటుంబానికి చెందిన ఒకరికి ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు బుత్వానికి విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా డ్యూటీ చేసే ప్రదేశంలో కనీసం ఉండడానికి రూము కూడా లేదని, రాత్రి వేళలో చెట్ల కింద పడుకునే వారని కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

# రంజాన్ వేడుకలలో ముస్లిం సోదరులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసం ప్రారంభం నుండి 30 రోజుల పాటు ఉపవాసదీక్షను ముస్లిం సోదరులు శవ్వాల్ నెలవంక కనిపించడంతో రంజాన్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వెళ్లి నమాజ్ చేశారు. అనంత చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకొని ఆత్మీయులకు బంధుమిత్రులకు పంపిణీ చేశారు. అలాగే పండుగ విశిష్టత గురించి మత గురువు ముస్లిం సోదరులకు వివరించారు. ఈ వేడుకల్లో భారీగా ముస్లింలు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్**



పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.విఘ్నేష్ 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఈ నెల18వ తేదీన జిల్లా బాక్సింగ్ అసోషియేషన్ క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ బాలుర బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 80 కేజీల విభాగంలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.విఘ్నేష్ బంగారు పథకం సాధించి మార్చి 22 నుండి 24 వరకు హైదారాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర బాక్సింగ్ క్రీడా సమైఖ్య అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే కె. విఘ్నేష్‌ని, బాక్సింగ్ కోచ్ ఎ.రామకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్త శ్రీనాథ్‌లు అభినంధించారు.

# 32 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వారిని గునుకుల కొండాపూర్ సమీపంలో సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి బొలెరో వాహనంలో తరలిస్తున్న సుమారు 32 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో ఖాసీంపేట్ గ్రామానికి చెందిన బొజ్జరాజును గుర్తించారు. సివిల్ సప్లై అధికారి బంగారం సురేందర్, నాయబ్ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయాన్ని గన్నేరువరం ఎస్సై తెలిపారు.

# మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం సన్మానం...

**సూర్య జమ్మికుంట**



మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల జామే మస్జిద్ ఈద్గానందు రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ ఈద్గా యొక్క గద్దె కూలిపోయే దశలో ఉండగా దానిపై తక్షణమే స్పందించి స్థానిక కౌన్సిలర్ తన సొంత ఖర్చులతో నూతన గద్దెను నిర్మించిన తనను మేము ఎప్పటికీ మర్చిపోమని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులో ఎగిత సుజాత అశోక్ దంపతులు మరిన్ని అత్యున్నత పదవులు అవరోధించారని ముస్లిం కులస్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు మతిన్, యూసఫ్, అన్వర్, మహబూబా అలీ, అంజత్, అఫ్జల్, గౌస్ ఖాన్, యాకూబ్‌లతో పాటు ఆబాది జమ్మికుంటకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**సూర్య వెల్గటూర్**



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సంకెనపల్లి గ్రామ సర్పంచ్ కుదురుపాక పూజిత సతీష్ అన్నారు. మండలంలోని సంకెనపల్లి గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరన్ని సర్పంచ్ కుదురుపాక పూజిత సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.గ్రామంలో 28ఆవులు, 42గేదెలకు నివారణ టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అరికిల్లా రాజు, అవునూరి మహేష్, రాజేందర్, నరేష్, వైద్య సిబ్బంది నాగరాజు, చంద్రయ్య, అంజి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు చర్యలేవి?

**- రోడ్లపై ఇదేచ్ఛగా కేజీవిల్స్‌తో తిరుగుతున్న ట్రాక్టర్లు - కోట్ల రూపాయల ప్రజాధనంతో రోడ్ల నిర్మాణం**

**- ఇందుర్తి, ముదిమాణిక్యంలో కొత్త రోడ్లను ధ్వంసం చేస్తున్న కేజీ వీల్స్**

**- చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు, సర్పంచులు**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలములోని కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు దారుణంగా ధ్వంసం చేస్తున్నాయి. వ్యవసాయ పనుల కోసం వాడే ఈ కేజీవిజిల్స్‌కు ఉండే ఇనుప పట్టీలు తారు రోడ్ల ఉపరితలాన్ని చిద్రం చేస్తూ రోడ్లను ప్రయాణానికి పనికిరాకుండా చేస్తున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూసిన ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె, ముదిమాణిక్యం, నవాబుపేట, తదితర గ్రామాల్లోని ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్లు వేస్తే సంవత్సరం తిరగకుండానే రోడ్లను ధ్వంసం చేస్తుంటే తమకు ఎందుకులే అనుకుంటూ ఆయా గ్రామాల సర్పంచులు, ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారు. అదనపు శ్రమ, ఖర్చు తగ్గుతుందన్న కొందరు ట్రాక్టరు యజమానులు, రైతుల స్వార్థానికి కోట్లాది రూపాయల విలువైన రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదన్న ధీమాతో ఇష్టారీతిన రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను పరుగుపెట్టిస్తుండడంతో రహదారులు దారుణంగా దెబ్బతింటున్నాయి. వ్యవసాయ పనుల్లో భాగంగా వరినాట్ల సీజన్‌లో ఇందుకోసం ట్రాక్టర్ల చక్రాలు తీసి వేసి కేజ్ వీల్స్ బిగించి దున్నుతారు. దీనివల్ల ట్రాక్టర్లు బురదలో ఇరుక్కొనే అవకాశం ఉండదు. ఈ చక్రాలను పొలంలో బిగించుకొని దున్నడం పూర్తయ్యాక విప్పివేసి టైర్లు బిగించిన తర్వాతే రోడ్లపైకి రావాలి. అయితే ట్రాక్టర్ల యజమానులు ఈ కాస్త శ్రమ ఎందుకన్న భావంతో ఇంటి వద్దనే కేజ్ వీల్స్ బిగించుకుని పొలాలకు వెళుతున్నారు. దీంతో ఇనుప చక్రాల ధాటికి తారురోడ్లపై గారెలు పడుతున్నాయి. ఈ కేజ్ వీల్స్‌తో ట్రాక్టరు ఒక్కసారి ప్రయాణిస్తే పదేళ్లు ఉండాల్సిన రహదారి రెండేళ్లకే దెబ్బతినిపోతుందని వాహనదారులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్‌లో వందలాది ట్రాక్టర్లు కేజీ వీల్స్‌తో ఈ రహదారుల్లో ప్రయాణిస్తున్నాయి. ఎవరైనా అడిగినా సమాధానం చెప్పే పరిస్థితి లేదు. పట్టించుకోవాల్సిన రవాణా శాఖ, రహదారుల శాఖ, పోలీసులు ఈ వాహనాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేజ్ వీల్స్‌తో రోడ్డుపైకి వస్తే వాహనాన్ని సీజ్‌చేసి జరిమానా విధించే అవకాశం ఉన్నప్పటికీ, ఎవ్వరూ పట్టించుకోరన్న ధీమాతో ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు దెబ్బతిని ప్రయాణానికి పనికి రాకుండా పోతున్నాయి. మరమ్మతులు చేసినా మళ్లీ యథా పరిస్థితే. వీటి దెబ్బకు రోడ్డు మొత్తం నాశనమయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. రవాణా శాఖ అధికారులతో పాటు రహదారుల శాఖ, పోలీసులు సమన్వయంగా స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు

**సూర్య, వీణవంక**

ఆత్మ పరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూరు గ్రామంలో దాదాపు వందలాది పైగా ముస్లింలు శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగ రోజున తయారు చేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద మత గురువులు చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను.... అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానంతో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్ ముస్లిం సోదరులకు స్వీట్లు పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో హిందూ, ముస్లిం ప్రతి ఒక్కరు కులమతాల కతీతంగా పండుగలు జరుపుకుంటారని వారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగు పొరుగు వారితో పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు, పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, పాలకవర్గం, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూరి వెంకట్‌కు వినతి పత్రం

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయించాలని కోరుతూ శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ విప్, డాక్టర్ బల్మూరి వెంకట్ నర్సింగ్‌రావుకు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ వ్యక్తిగా ఎంపికైన తరువాత ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ మొదటిసారిగా హుజురాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆయనకు ప్రభుత్వ విప్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు డంపింగ్ యార్డ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు కలిసి డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ వల్ల గాలి, నీటి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు వివరించారు. ముఖ్యంగా గ్రామాలు, కాలనీలకు సమీపంగా చెత్త యార్డ్ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకుని, యార్డ్‌ను మార్చాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బేతిగల్, వల్భాపూర్ గ్రామాల్లో నేడు విద్యుత్ నిలిపివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ సబ్-స్టేషన్ పరిధిలో నెలవారి నిర్వహణ, అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు బేతిగల్, వల్భాపూర్ గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు, రైతులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించవలసిందిగా అధికారులు కోరారు.

### విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ధర్మాజీపేట్ గ్రామానికి చెందిన గుగ్లావత్ చిరంజీవి (40) అనునతను ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు రాయికల్ ఏఎస్సై దేవేందర్ తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన చిరంజీవి గ్రామంలోని లక్కం కుంటకు చేపలు పట్టడానికి వెళ్లి పొలాలకు వెళ్లే కరెంటు వైర్ కు తీగలు అమర్చి ఇట్టి తీగను కర్రకు అమర్చి కుంటలో చేపలు పడుతూ, కర్రను ఒడ్డుపై పెట్టి నీటిలో దిగి చేపలు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ కర్ర ఒడ్డుమీద నుండి జారి నీటిలో పడగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చిరంజీవి పడిపోగా, ఇట్టి విషయం తెలిసిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెళ్లి చూసి బతికి ఉన్నాడని ఆశతో రాయికల్ లోని యశోద హాస్పిటల్ కు తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి, అప్పటికే చిరంజీవి మృతి చెందినాడని తెలిపినారు. ఇట్టి మృతి పై మృతుడి భార్య గూగులవత్ చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దేవేందర్ తెలిపారు. కాగా మృతుడు కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు.

### దీక్షిత హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి అడ్లూరి

**సూర్య వెల్గటూర్**



మండల కేంద్రంలోని దీక్షిత హాస్పిటల్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. శివాజీ, గుండా జగదీశ్వర్, నాయకులు మెరుగు మురళీ గౌడ్, శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్, మద్దుల గోపాల్ రెడ్డి, బందెల ఉదయ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బేతిగల్ అభివృద్ధికి బండి సంజయ్ భరోసా

**- రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో బిజెపి సర్పంచ్ చొప్పరి సారమ్మ - సారయ్య సారథ్యంలో ప్రజలు చూపిన మద్దతుకు కృతజ్ఞతగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజిఎస్) కింద మంజూరైన రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను శనివారం అధికారికంగా ప్రారంభించారు. తమ గ్రామానికి నిధులు మంజూరు చేసినందుకు బండి సంజయ్ కి, అలాగే సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి సర్పంచ్ చొప్పరి సారమ్మ - సారయ్య, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ... బిజెపి సర్పంచులు గెలిచిన గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టాలని కేంద్రమంత్రి బండి సంజయ్ సంకల్పించారని, అందులో భాగంగానే బేతిగల్‌కు ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సారమ్మ-సారయ్యతో పాటు బూత్ అధ్యక్షులు ఐలయ్య, రాజేశ్వర రావు, రాజు, శ్రీనివాస్ రావు, ఇతర బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు అందులకు చూపు ప్రసాదించిన మృతుడు మొండయ్య

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామ నివాసి గడిగొప్పుల మొండయ్య అనారోగ్యంతో మరణించగా, గడిగొప్పుల నరేష్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో LVP టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మృతుని భార్య మల్లక్క కు కుమారులు రాకేష్ గణేష్.లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి. ఖ్యాతం మల్లేశం మెరుగు సారంగం అల్లం సతీష్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, కొండ్ర వేణు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# రామగుండంలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

## - ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక నమాజ్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రామగుండం నియోజకవర్గంలోని పలు ఈద్గాలతో పాటు పట్టణంలోని శారదనగర్, ఫోరింక్లయిన్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల అధ్యక్షులు కూడా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే వారి ఆనందాన్ని పంచుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సహనం, దానం, సోదర భావం వంటి విలువలను మనకు నేర్పుతుందని తెలిపారు. గోదావరిఖని షాదీ ఖానా కోసం 2008లో 18 గుంటల భూమి మంజూరు చేసి సుమారు రూ.46 లక్షలు ఖర్చు చేయడంతో పాటు, అదనంగా రూ.50 లక్షలు విడుదల చేయించినట్లు చెప్పారు. రామగుండం షాదీఖానా కోసం రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ముస్లిం యువత అభివృద్ధి కోసం ఎలక్ట్రికల్ స్కూటర్లు, స్టిచ్చింగ్ మిషన్లు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణలో ఏ మునిసిపాలిటీలో లేని విధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 6 కార్పొరేటర్ స్థానాలు ముస్లిం సమాజానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రామగుండం చరిత్రలో తొలిసారిగా హజ్ కమిటీ మెంబర్ పదవిని ఒక ముస్లిం మహిళకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. చివరిగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రంజాన్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఇక్కడి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైవింక్లయిన్ వద్ద ఉన్న ఈద్గాను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్ అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా కార్యక్రమాలు జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షలు మనలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు న్యాయం చేయని బడ్జెట్

- రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు న్యాయం ఎక్కడ..?
- బీసీల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి ఎలా సాధ్యం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం
- నేషనల కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర జనాభాలో మెజారిటీ అయిన బీసీలకు బడ్జెట్ లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని, బడ్జెట్ బీసీలను తీవ్రంగా నిరాశ పరిచిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. ప్రభుత్వ కుల సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు సుమారు 56 శాతం జనాభా ఉన్నప్పటికీ, బడ్జెట్ లో వారి అభివృద్ధికి కేటాయించిన నిధులు రూ.12,511 కోట్లు మాత్రమేనని మండిపడ్డారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం 3% మాత్రమే నిధులు కేటాయించారన్నారు. బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్ లేకపోవడం, కుల గణన ఆధారంగా ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం బీసీలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతున్నాయని అన్నారు. రాష్ట్ర జనాభాలో మెజారిటీ ఉన్న బీసీలకు తగిన వాటా ఇవ్వకపోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతిసంవత్సరం బీసీల అభివృద్ధికి రూ.20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, గత రెండు సంవత్సరాల్లో కలిపి రూ.5,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. రాష్ట్రంలో బీసీ సమాజ సమగ్ర అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించి బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్లను బలోపేతం చేసి యువతకు సబ్సిడీ రుణాలు, వ్యాపార ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి పథకాలు అమలు చేయాలని ఆయన సూచించారు. బీసీలు మేల్కొని ఐక్యంగా పోరాడకపోతే ఈ అన్యాయం ఎప్పటికీ ఆగదని ఓ పత్రిక ప్రకటనలో హెచ్చరించారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ అధికారులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా శనివారం ఆయనను మున్సిపల్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్న విజయ రమణారావు ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు దక్కడం సంతోషదాయకమని కొనియాడారు. వారి మార్గదర్శకత్వంలో పెద్దపల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల గొంగడి ధర్నాకు తరలిరండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలోని గొర్రెల కాపరుల హక్కులు, ఆత్మగౌరవం మరియు మార్కెట్ స్థలాల రక్షణ కోసం ఈ నెల 23న జిల్లా కలెక్టరేట్ ముందు భారీ గొంగడి ధర్నా నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రకటించింది. శనివారం పెద్దపల్లి శాంతినగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్ మాట్లాడుతూ తమ జీవనోపాధిని, మార్కెట్ స్థలాలను కాపాడుకోవడానికి ఇది ఒక చారిత్రాత్మక పోరాటమని, హక్కుల కోసం నిశ్శబ్దంగా ఉంటే భవిష్యత్తు అంధకారమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన హక్కులను కాపాడటానికి ఎవరూ రారని, మనకోసం మనమే పోరాడాలని పిలుపునిచ్చారు. మార్చి 23న ఉదయం 10:30 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న గొంగడి ధర్నాకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి యాదవులు, కురుమలు, గొర్రెల కాపరులు వందలాదిగా తరలిరావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ సాంప్రదాయ గొంగడి ధరించి వచ్చి తమ ఐక్యతను, శక్తిని ప్రభుత్వానికి చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదని, రాబోయే తరాల భవిష్యత్తు కోసం చేసే ఉద్యమమని వారు పేర్కొన్నారు. అనంతరం గొంగడి ధర్నా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్ల అంజయ్య యాదవ్, మండలాధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా వ్యాప్తంగా వైభవంగా ఈద్ వేడుకలు

## - ఈద్గాల వద్ద సామూహిక నమాజ్‌లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగాయి. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు, శనివారం ఉదయం ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని చందపల్లి రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో చేరి సామూహిక నమాజ్ చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతిరూపమని కొనియాడారు. గంగా-జమునా తహజీబ్‌కు నిదర్శనంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నమాజ్ నేపథ్యంలో పోలీసులు ఈద్గాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# డీసీసీ కార్యదర్శి గా కారెంగల రమేష్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పెద్దపల్లి మండలం పెద్దకాలవల గ్రామానికి చెందిన కారెంగల రమేష్ నియామకమయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన జిల్లా కార్యదర్శిగా చోటు దక్కింది. రమేష్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌లకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విప్ విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని రమేష్ తెలిపారు.

# అప్పులు తీర్చలేక కౌలు రైతు ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కునారం గ్రామంలో కౌజుల మల్లయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మధునయ్య మేస్త్రి పనితో పాటు వ్యవసాయ భూములను కౌలు చేసుకుంటూ జీవించేవాడు. కానీ విధి వక్రీకరించి మేస్త్రి పని రోజు లభించకపోవడంతో అంతంత మాత్రం వచ్చే ఆదాయం తో ఇల్లు గడవక, వ్యవసాయానికి తెచ్చిన పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక మనస్థాపంతో తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తాను మరణించక ముందే తన పరిస్థితి గురించి ఊర్లో ఒక వ్యక్తికి ఫోన్ చేయగా, అతను వ్యవసాయ క్షేత్రానికి వచ్చి అతనిని తన ద్విచక్ర వాహనంపై పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుక వెళ్లారు. కానీ చికిత్స చేస్తుండగాని అతడు మరణించాడని అతని భార్య కందుల స్వరూప తెలియజేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేష్ తెలియజేశారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిపై సీనియర్ల ఆగ్రహం

**- ఎమ్మెల్యే తొందరపాటుతో పార్టీ కి నష్టం - కార్యకర్తలకు దూరంగా కౌశిక్ రెడ్డి**

**- ఎమ్మెల్యే మారకపోతే మేమే మారుతాం - గులాబీ నేతల రహస్య సమావేశం**

**సూర్య, హుజురాబాద్ / జమ్మికుంట**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దుందుడుకు విధానాలు, ఎవరిని లెక్కని చేయని తనం, హైదరాబాద్ కే పరిమితం అయిపోవడం, నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండకపోవడంతో పార్టీని నమ్ముకొని ఓడిన, గెలిచిన పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు కౌశిక్ రెడ్డి వైఖరి పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారుల సమావేశంలో ఉండగానే హుజురాబాద్ నియోజకవర్గంనకు చెందిన ఐదు మండలాల సీనియర్ గులాబీ నేతలు, ముఖ్య నాయకులు జమ్మికుంట శివారులో రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు చెందిన సీనియర్ నాయకులు పార్టీ పరిస్థితి పట్ల, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మొండి వైఖరి వల్ల, నిరంకుశ విధానాలతో పార్టీకి జరుగుతున్న నష్టాన్ని చర్చించారు. కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు జరిగిన అనేక పరిణామాలను, దాని వల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు నష్టపోయిన విధానాన్ని వారు ఎండగట్టారు. ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు పార్టీ విప్ పదవి ఉన్నప్పటి నుండి ఆయన అధికారులపై దురుసుగా ప్రవర్తించడం, ఒక నియంత మాదిరిగా అవసరం లేకుండా కాన్వాయ్ మెయింటైన్ చేయడం పట్ల పార్టీకి వచ్చిన నష్టం గురించి వివరించారు. ఎమ్మెల్యే




ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీ అధికారం కోల్పోవడంతో నా రాజుగా ఉన్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన కౌశిక్ రెడ్డి తన వ్యక్తిగత ఇమేజ్ కోసం అడ్డగోలు మాటలు మాట్లాడడం, హుందాతనం మరిచిపోయి చిల్లర మాటలు మాట్లాడడం, అనేక వివాదాల్లో ఇరుక్కోవడం, స్థాయిని మించి స్టేట్ మెంట్లు ఇవ్వడం... ఇది తగదు అని చెప్పిన సీనియర్ల మాట వినకపోవడం, ఇలాంటి స్టేట్ మెంట్లతో పార్టీకి నష్టం కలుగుతుందని చెప్పినా పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో వివాదం, అధికార పార్టీ నాయకులతో వివాదం పెట్టుకోవడం, వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడడం, ఇవన్నీ పార్టీ ఎదుగుదలకు నష్టం వాటిల్లిందని వారు అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా జరిగిన వివాదం, ఈ నాయకుల్ని పట్టించుకోకపోవడం హైదరాబాద్ లోనే మకాం వేయడం, హుజురాబాద్ కు రాకపోవడం, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం పట్ల సీనియర్ కార్యకర్తలు, నాయకులు విసిగిపోయారని అన్నారు. ఫోన్ చేసిన ఎత్తకపోవడం లాంటి చర్యల పట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఆది నుండి మేము ఉన్నామని, మధ్యలో వచ్చిన కౌశిక్ రెడ్డిని పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ఆయన వెంట ఉండి గెలిపించుకున్నామని, ఇప్పుడు కూడా పార్టీలోనే ఉంటామని, కానీ కౌశిక్ రెడ్డి దుందుడుకు వ్యవహారాల వల్ల పార్టీ నష్టపోతుంటే చూడలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చే వ్యవహారంలో కౌశిక్ రెడ్డి తొందరపాటు వల్లనే జమ్మికుంటలో, హుజురాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ దెబ్బతిందని, అయినప్పటికి ఆయన వ్యవహారం మారకపోవడం, ఇంకా పార్టీకి నష్టం అవుతుందని, ఇలా అయితే పార్టీని నమ్ముకొని ఉన్న తమలాంటి నాయకులకు ఎంతో నష్టమవుతుందన్నారు. నాయకులపై, కార్యకర్తల పై దురుసుగా మాట్లాడడం, వెంట ఉన్న వారిని తిట్టడం తమకు బాధ కలిగించిందని పలువురు నాయకులు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ పరిస్థితిని సమీక్షిస్తారని భావించామని, కానీ హైదరాబాద్ లోనే ఉండడం పెద్ద నాయకులతో ఉన్న వీడియోలు, రీల్స్ వాట్ అప్ లో పెట్టడం తప్ప పార్టీ గురించి ఆయన స్పందించక పోవడం తమకు బాగా కలిగించిందని పలువురు అన్నారు.

# వర్షం వస్తే వణుకుతున్న 'డబుల్ బెడ్ రూమ్' కాలనీ...

**- నాణ్యత లోపాలతో ఇళ్లలోకి నీరు... - కాలనీ ప్రజలకు వినియోగంలో ఉన్న స్థలంపై వివాదం...**

**- 'వివో భవనాల' ఏర్పాటుపై స్థానికుల ఆందోళన... - వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

**సూర్య, ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఈ ఇళ్లు నాణ్యత లోపాలతో ఉన్నాయని,వర్షాకాలం వస్తే ఇళ్లలోకి నీరు చేరి జీవనం దుర్భరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్యాంక్ నీరు నిల్వ ఉండడం,వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం వల్ల బియ్యం,పప్పులు తదితర నిత్యావసర వస్తువులు తడిసి నష్టపోతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు.వర్షం పేరుకే భయంతో రోజులు గడుపుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చిన్నపాటి కార్యక్రమాలు,బతుకమ్మ వేడుకలు,కాలనీ వాసుల అవసరాలకు ఉపయో



గించుకుంటున్నామని పేర్కొన్నారు.గతంలో అదే స్థలాన్ని కాలనీ వాసుల వినియోగానికి ఉంచుతామని అప్పటి సర్పంచ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం ఆ స్థలంలో 'వివో భవనాలు' నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారని,ఇది తమకు అన్యాయమని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల పేరిట ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఒత్తిడి తెస్తున్నారని,అధికారుల మాటలతో భయాందోళనకు గురవుతున్నామని మహిళలు తెలిపారు.ఇప్పటికే ఇళ్ల సమస్యలతో సతమతమవుతున్న తమకు,అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని కూడా దూరం చేయడం తగదని అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నాణ్యతపై సమగ్ర పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని,అలాగే ఖాళీ స్థలాన్ని కాలనీ వాసుల అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బండి సంజయ్

**- మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

**- ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్**

**సూర్య మల్యాల**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం



మధ్యాహ్నం కొండగట్టుకు వచ్చారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లతో కలిసి అంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి రాకను పురస్కరించుకుని మేళతాళాలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అంజన్న ఆలయం చుట్టూ బండి సంజయ్ ప్రదిక్షణలు చేశారు.శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్లిన బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా కప్పి ఆశీర్వచనం అందించారు.



## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పార్టీ వీడవద్దని కోరాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో తెలియని వారు ఎవరు ఉండరని, ప్రతిపక్షంలో ఉన్న ప్రజల గొంతుక గా ఉన్న నాయకుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. జీవన్ రెడ్డి బాధపడుతే మేము బాధపడ్డట్టే అని కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జీవన్ రెడ్డితో గతంలో మాట్లాడారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుకుంటున్న సమస్యల ను జీవన్ రెడ్డి మా దృష్టికి తీసుకవచ్చారని వాటిని పార్టీ అధిష్టానంతో చర్చిస్తామని వివరించారు.

## ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలను వినియోగించుకోండి

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**"ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని" ప్రారంభించిన కేంద్ర మంత్రి**

**సూర్య కరీంనగర్**



రాష్ట్రంలో మెడిసిన్స్ కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా పీఎం జన ఔషధి కేంద్రాల్లో దొరికే చౌక మందులను వినియోగించుకోవాలని కోరారు.శనివారం కరీంనగర్ లోని ముకరంపుర డాక్టర్ స్ట్రీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం"ను ప్రారంభించారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. దీంతోపాటు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మెడిసిన్స్ కొనుగోలు చేయాలంటే అత్యంత ఖరీదైన వ్యవహారమైందన్నారు. మెడిసిన్ కొనుగోలు చేసే స్థోమత లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల బాధలు, ఆర్థిక కష్టాలు తెలుసు కాబట్టే నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు" తెరిచి చౌక ధరకే మెడిసిన్స్ అందిస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు అంటే ప్రభుత్వం తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ స్టోర్లు అని, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనే పథకం కింద నిర్వహించబడుతున్నాయని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందుల అందుబాటులో ఉంచడం, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఈ జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.



## ఎస్సై చంద్రశేఖర్ అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రణవ్

**సూర్య ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో శనివారం ఉదయం బలవన్మరణానికి పాల్పడిన కరీంనగర్ 2వ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ పార్థివదేహానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు మాట్లాడుతూ ఒకే కుటుంబం నుండి తక్కువ వ్యవధిలో ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్‌కు హుజురాబాద్‌లో ఘన స్వాగతం

**సూర్య, వీణవంక**

ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ కి వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు ?చింతల శ్యాంసుందర్ రెడ్డి (మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు) జడల శ్రీకాంత్ (హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్) గట్టయ్య, ఇతర మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్‌గా బల్మూర్ వెంకట్ నియామకం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆకాంక్షించారు.



# జూలపల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థాయికి ఎదిగిన ఎమ్మెల్యే విజయరమణారావు

### - రైతుల పక్షాన నిరంతర పోరాటాలకు గుర్తింపు

**సూర్య జూలపల్లి**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులవడం ఆయన సుదీర్ఘ ప్రజా సేవా ప్రస్థానానికి లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. రాజకీయ బాటను చూపిన జూలపల్లి నేల ఆశీస్సులతోనే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని జూలపల్లి ప్రజలు సంబరపడుతున్నారు.1995లో తెలుగుదేశం పార్టీ తరఫున జూలపల్లి జెడ్పిటిసిగా రాజకీయాల్లో ప్రవేశించిన విజయరమణారావు, గ్రామీణ సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి 2009లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన, 2014, 2018 ఎన్నికల్లో పరాజయాలను ఎదుర్కొన్నప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. ఓటమి తర్వాత కూడా ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ముఖ్యంగా రైతుల కష్టాలను అర్థం చేసుకుంటూ వారి పక్షాన పోరాటం కొనసాగించడం ఆయన నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.పంట నష్టాలు, సాగునీటి కొరత, మార్కెట్ ధరల సమస్యలపై రైతుల తరఫున నిలబడి పలు సందర్భాల్లో ఉద్యమాలు నిర్వహించిన విజయరమణారావు, రైతు సంక్షేమంపై తన కట్టుబాటును నిరూపించారు.2017 లో టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన



కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజలతో మరింత చేరువయ్యారు. క్రమశిక్షణ, ప్రజలతో అనుబంధం, సేవాభావం ఆయనకు రాజకీయంగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి.ఈ సందర్భంగా విజయరమణారావు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. నాడు జెడ్పిటిసిగా రాజకీయ భిక్ష అందించిన జూలపల్లి ప్రజల బలంతోనే నేడు రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితుడిని అయ్యానన్నారు. ప్రజల నమ్మకాన్ని మూలధనంగా తీసుకుని, ఒడిదుడుకులను అధిగమిస్తూ ముందుకు సాగిన విజయరమణారావు రాజకీయ ప్రస్థానం ప్రజా నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఆయన చేపట్టిన బాధ్యతలు ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా దోహదపడతాయని మండల ప్రజలు భావిస్తున్నారు. మండల కాంగ్రెస్ నాయకుడు ఈర్ల స్వామి మాట్లాడుతూ జూలపల్లి ఆశీస్సులతో ఎదిగిన నాయకుడిగా విజయరమణారావు రాష్ట్ర స్థాయిలో గౌరవం పొందడం మండలానికి గర్వకారణమని అన్నారు. ఓటమి సమయంలో కూడా ప్రజల మధ్య ఉండి రైతుల కోసం పోరాడిన ఆయనకు ఈ పదవి తగిన గుర్తింపని పేర్కొంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంలో సిరికొండ కొమురయ్యకు స్థానం

**సూర్య జూలపల్లి**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యునిగా జూలపల్లి మండల కేంద్రానికి చెందిన సిరికొండ కొమురయ్యను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న కొమురయ్య గ్రామ స్థాయి నుంచి కిసాన్ విభాగం మండల అధ్యక్షులు స్థాయివరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకత్వ లక్షణాలను చాటుకున్నారు. ఆయనకు జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది.కొమురయ్య పార్టీ పట్ల చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై ఆయన చూపిన చొరవను గుర్తించి ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ బాధ్యతలు అప్పగించినట్లు మండల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిరికొండ కొమురయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. కొమరయ్య నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలి

### -పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి అని పెద్దపల్లి జిల్లా డిసిపి బి.రామ్ రెడ్డి అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ ఆహ్వానం మేరకు ఆయన ఇంట్లో రంజాన్ వేడుకలలో డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ లను పండుగ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ లో ముస్లింలు ఉన్నారని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అతి పవిత్రమైందని ఈ మాసంలో బీదలకు దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. రంజాన్ ముగింపుతో ఆనందం చాలా మధ్య రంజాన్ పండుగ నిర్వహించుకున్న పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ ఖాన్,ఇజాజ్ ఖాన్,అల్ఫాన్ ఖాన్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన మనాలి ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**




రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సామాజిక ఐక్యతకు ప్రతీకగా తోఫా పంపిణీ కార్యక్రమం శనివారం ఇక్కడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి మనాలి ముస్లిం సోదర సోదరీమణులకు తోఫాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ఆధ్యాత్మికత, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల మధ్య ఐక్యత, సౌహార్దత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పి, సామాజిక సమైక్యతను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని చెప్పుకోవచ్చు.

## మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం రంజాన్

**సూర్య సుల్తానాబాద్**

మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం రంజాన్ పండుగ అని పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్ గా ప్రాంతంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. మైనారిటీ నాయకులు నవాబ్, గోరే బాయ్ ఏర్పాటు చేసిన తే నీటి విందులో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజ్జన్న తో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ నీషాద రఫిక్, ఫయీం, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ఫారూఖ్, మోబిన్ లు ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొనగా మైనారిటీ నాయకులు విజ్జన్న ను ఘనంగా సన్మానించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజ్జన్న అన్నారు. ఈ కార్యక్రమాలలో ఐల రమేష్ , కందుకూరి ప్రకాష్ , ముస్థాల రవీందర్, సామల హరికృష్ణ, అంతటి లక్ష్మణ్ , సామల రాజేంద్రప్రసాద్ , సలీం,పుచ్చు, వసీం, దేవరకొండ మణిదీప్, బొమ్మ సాయి, ముజ్జు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సుల్తాన్‌పూర్‌లో రంజాన్ వేడుకలు ఘనంగా

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు దూళికట్ట, ముప్పిరి తోట, సుల్తాన్‌పూర్ గ్రామాల పరిధిలోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సామరస్యాన్ని చాటుకున్నారు.రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత, అనురాగాలను పెంపొందించే పవిత్ర సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కప్పల ప్రవీణ్, రామిడి శైలజ-వెంకట్రామిరెడ్డి, మారం కొంరయ్య, కవ్వంపల్లి బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కి ఎంపికైన పత్తిపాక విద్యార్థులు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఎదుల్ల అధ్యంత్, సమన్విత అనే విద్యార్థులు కాంప్లెక్స్ స్థాయిలో శుక్రవారం నిర్వహించిన రీడింగ్ కాంపిటేషన్స్ లో తెలుగు,ఇంగ్లీష్ జూనియర్ విభాగాల్లో విజేతలుగా నిలిచి మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పది పాఠశాలలనుండి వచ్చిన విద్యార్థులకు రీడింగ్ పోటీలు నిర్వహించగా జడ్జిలు అధ్యంత్, సమన్విత లను విజేతలుగా ప్రకటించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, గ్రామ సర్పంచ్ మందాలా శ్రావణి హరీష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఏలేటి పద్మ, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునీల్, చెక్కపల్లి అరుణశ్రీ, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం, వార్డు మెంబర్లు అభినందించారు.

## కమాన్ పూర్ మాజీ ఎంపీపీ ని ఓదార్చిన పోలీసు అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కూతురు కోల్పోయిన దుఃఖంలో ఉన్న ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ ను వారి కుటుంబ సభ్యులను శనివారం పోలీసు ఉన్నతాధికారులు పరామర్శించారు. కమాన్‌పూర్ గ్రామానికి చెందిన మల్యాల రాంచంద్రం గౌడ్ చిన్న కుమార్తె సుప్రజ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో శనివారం పెద్దపల్లి డీసీపీ డి. భూక్య రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత మడత రమేష్ వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సుప్రజ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన అధికారు లు, తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా నిలవాలని, బాధను తట్టుకుని ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని అన్నారు. పోలీసులు స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించడం మానవీయతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రంజాన్ పర్వదినం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు మహమ్మద్ మొకీద్ నిర్వహించిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరయ్యారు. పాయసం స్వీకరించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం

## - హామీలు గాలికొదిలిన ప్రభుత్వం పై టీయూడబ్ల్యూజే మండిపాటు





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమ నిధికి ప్రత్యేక కేటాయింపులు చేయకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( TUWJ-H -143) నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ విమర్శిం చారు. జర్నలిస్టుల సంక్షేమ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ మానవతా దృక్పథంతో వెన్నుదన్నుగా నిలుస్తోందని ఆశపడితే నిరాశే ఎదురైందని అన్నారు. జర్నలిస్టుల పట్ల, జర్నలిస్టుల సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుంది అన్నారు. పాత్రికే యులకు సంబంధించి సంక్షేమ నిధిపై బడ్జెట్ లో పొందుపరచకపోవడం సరైనది కాదన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని చెబుతూ వచ్చిన తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా జర్నలిస్టుల కోసం 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్తామని చెప్పి ప్రస్తుతం బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం మోసపూరితమ న్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల రంగం పట్ల వివక్షతను పెంచుకోవడం మానుకోవాలన్నారు. అదేవిధంగా చాలాకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంపై కూడా ప్రభుత్వం ఎలాంటి ప్రస్తావన చేయకపోవడంపై విచారకర మన్నారు. బడ్జెట్లో జర్నలిస్టులకు ఎలాంటి సంక్షేమ నిధి కోసం కేటాయింపులు చేయకుండా కల్లబొల్లి ప్రకటనలు చేస్తూ పాత్రికేయులను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్న లిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు.. దీనిని బట్టి చూస్తే జర్నలి స్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు అనుమానం కలుగుతు ఒదన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా భావిస్తున్నట్లు టి యు డబ్ల్యు జే నాయకులు అంకరి ప్రకాష్, తగరపు శంకర్ లు అభిప్రాయపడ్డారు. పాత్రికే యుల సంక్షేమ పట్ల ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా ఉందని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మౌనంగా వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడం కోసం అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చూస్తూ ఊరుకోదని, రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట చేస్తామని వారు హెచ్చరించారు.

# నర్మెట్టలో యాసంగి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం

**సూర్య - ఎలిగేడు**



జిల్లా నర్మెట్టలో ఈ నెల 22న ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యాసంగి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 12 గ్రామాల సర్పంచు లు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావా లని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, 200 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన కూడా నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ఈ ప్రదర్శనలో రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధానాలు, నేల స్వభావానికి అనుగుణమైన పంటల ఎంపిక, నాణ్యమైన వరి వంగడాలు తదితర అంశాలపై నిపుణులు మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి హాజరయ్యే సర్పంచులు, ప్రజా ప్రతినిధుల కోసం రవాణా సౌకర్యంగా మూడు బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలిగేడు బస్టాండ్, దూళికట్ట, సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీల వద్ద బస్సులు అందుబాటులో ఉంటాయని, ఉదయం 9.30 గంటలకు బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనేవారికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు ఉమాపతి తెలిపారు.

# ముస్లిం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## - కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**సూర్య, ముత్తారం**



ముస్లిం సంక్షేమానికి రాష్ట్ర ప్రభు త్వం, మంత్రి శ్రీధర్‌బాబు ఎంత గానో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. శనివారం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లో రంజాన్ సందర్భంగా జరిగిన ప్రార్థన స్థలానికి వెళ్లి ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. గత నెల రోజుల నుండి దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ ముగిసి ఈద్ ఉల్ ఫితర్ పండుగ జరుపుకోవడం సంతోష కరమన్నారు. అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు, మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా, ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజీద్ పాషా, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మైదం బంద సర్పంచ్ బియ్యాని శివకుమార్, అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, కొట్టే ఉపేందర్, అనవేన తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, రామ్ రాజయ్య పాల్గొన్నారు.

# వ్యవసాయానికి కొత్త దిశ

## - మండల వ్యవసాయ అధికారిణి....ప్రత్యూష

### - నేడు నర్మెట్టలో సీఎం ప్రారంభించనున్న రైతు కార్యక్రమాలకు తరలిరావాలి..

**సూర్య, జూలపల్లి**



నేడు సిద్ధిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో రాష్ట్ర స్థాయి ప్రాధాన్యత కలిగిన భారీ రైతు కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న తరుణంలో జూలపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రత్యూష పిలుపునిచ్చా రు.నర్మెట్టలో సీఎం రేవంత్ రెడ్డి యాసంగి పంటలకు సంబంధించిన రైతుబంధు నిధులను విడుదల చేయనున్నారు. అదేవిధంగా ఆధునిక సాంకేతికతతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించను న్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞా నాలు, ఉత్పత్తులను పరిచయం చేస్తూ సుమారు 200 కంపెనీల స్టాళ్లతో విస్తృత ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమానికి జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా మండల వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. జూలపల్లి గ్రామపంచాయతీ, రైతు వేదిక తెలుకుంట, రైతు వేదిక వడు కాపూర్ కేంద్రాల నుండి మూడు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి, రేపు ఉదయం 9.30 గంటలకు బయలుదేరనున్నట్లు, కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రత్యూష తెలిపారు.

# సోదరభావంతో మెలగడమే రంజాన్ సందేశం

## - బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

### - ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దాసరి ఉష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ప్రాంతంలో గల ఈద్గా వద్ద పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష ఈద్గాను సందర్శించి,అక్కడ ప్రత్యేక ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను స్వయంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వా నికి, మత సామరస్యానికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి,లోక కల్యాణం కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు.గంగా-జమునా తెహజీబ్‌కు నిలయమైన మన ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలుగుతూ పండుగలు జరుపుకోవడం ఆనందదాయకమని,ఈ పండుగ జిల్లా ప్రజల ందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ ంలో బీసీ జేఏసీ నాయకులు అలువాల రాజేందర్,ఎండి.మాలిక్, బీఆర్ఎస్ నాయకులు మురుమూరి శేఖర్,గాజుల రమేష్,మెరుగు సాగర్,ఎనగందుల నిరంజన్, ఆముదాల అరుణ,మచ్చ రాహుల్,కల్వల చరణ్, అజీమ్,ఖలీల్, అబ్బు, రజనీకాంత్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గ్రామస్థులకు ఆరోగ్య భరోసా

## - తిప్పయిపల్లిలో మెడికల్ క్యాంప్ సక్సెస్

**సూర్య, కొడిమ్యాల**



గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తిప్ప యి పల్లి గ్రామ పంచాయ తీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవం తంగా నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన సన్‌రైజ్ హాస్పిటల్, 9జు ఫర్టిలిటీ సెంటర్, శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య నిపుణులు ఆరోగ్యంపై సూచనలు అందించి, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి, పర్లపెల్లి సురేష్, బొక్కెన నరేష్, బొక్కెన హరీష్, హాస్పిటల్ మేనేజ్మెంట్ రాజేందర్, వైద్య బృందం మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఉగాది పురస్కారాలను అందుకున్న పద్మశాలి సంఘం నేతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ లో పద్మశా లి చేనేత రాష్ట్ర ఐక్య వేదిక, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో కమాన్ పూర్ మండల పద్మశాలి సంఘం నాయకులు పురస్కారాలను అందుకున్నారు. కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు, రొంపికుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపు, సిద్దిపల్లె మాజీ సర్పంచ్, పద్మశాలి మంథని నియోజకవర్గ నాయకులు తాటికొండ శంకర్, పద్మశాలి సంఘం మండల నాయకులు బత్తుల సమ్మయ్య, మెరుగు వెంకటేష్ పద్మశాలి ఉగాది పురస్కారాలను సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత పద్మశాలి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాళ్ళకటి రాజకుమార్, డిఎస్ పి చిలుకూరి వెంకటేశ్వర్లు, అర్గనైజర్లు ఇప్పలపల్లి రమేష్, మార్త రమేష్, బత్తుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 25వ తేదిన క్రీడా పాఠశాలలకు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 25వ తేదీన క్రీడా పాఠశాలల ఎంపిక నిర్వహించడం జరుగు తుందని మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ శనివారం తెలిపారు. మండల ంలోని ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఎంపికలు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 4వ తరగతిలో క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందేందుకు ఈ ఎంపికలు చేపడుతున్నట్లు వివరించారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు 3వ తరగతి పూర్తి చేసి, 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ఉండాలని అర్హతగా పేర్కొన్నారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం తీసుకుని హాజరు కావాలని సూచించారు. ఈ ఎంపికల్లో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 600 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్‌తో పాటు ఎత్తు, బరువు కొలతలు నిర్వహించబడతాయి. కావున అర్హత కలిగిన విద్యార్థులు సకాలంలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ కోరారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం ఉప్పర మల్యా ల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బందికి రంజాన్ పండగ సందర్భంగా సర్పంచ్ ముద్దం నగేష్ నిత్యావసర సరు కులు శనివారం పంపిణీ చేశారు. మహమ్మద్. బాబుఖాన్ రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ సిబ్బందికి నెలరోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో ఉపసర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ప్రస్తావన లేని బడ్జెట్

- జర్నలిస్టుల సంక్షేమానికి నిధుల కేటాయించనీ ప్రభుత్వం - అన్ని జర్నలిస్టు సంఘాలు ఆందోళనలకు సిద్ధం కావాలి

- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బండెల రాజశేఖర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలోని ప్రవేశ పెట్టిన 2026 -27 వార్షిక బడ్జెట్ లో జర్నలి స్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావనే లేదని, అసలు జర్నలిస్టుల సంక్షేమానికి నిధుల కేటా యింపు చేయలేదని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండెల రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార శాఖ ను ప్రభుత్వం మరిచి పోయిందన్నారు. మీడియా అకాడమీ గురించి బడ్జెట్లో ఏమి చెప్పలేదని బడ్జెట్ లో నిధులను కేటాయించకుండా జర్నలి స్టులకు సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాల గురించి కూడా ఏమీ ప్రస్తావించలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరాలేదన్నారు. కనీసం అక్రిడేషన్ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు యేండ్లుగా గడువును పొడిగించుకుంటూ పోతున్న ప్రభుత్వం జర్నలి స్టులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి గా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాలు కోరినా సర్కార్ స్పందించ లేదన్నారు.వేలాది మంది జర్నలిస్టులు బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డు ల ప్రస్తావనే లేదన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసు కుపోతున్న మీడియా పట్ల పూర్తి నిర్లక్ష్యం కనిపి స్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడేషన్, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మహిళా



జర్నలిస్టుల సమస్యలపై బడ్జెట్ లో రేఖా మాత్రం గా కూడా ప్రస్తావించిక పోవడం అన్యాయమన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కనీసం జర్నలిస్టుల సంక్షేమంపై ప్రస్తావించని ప్రభుత్వం జర్నలి స్టులకు ఇంటి స్థలాల విషయంలో రెండు నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాన్చివేత ధోరణికి పాల్పడుతు న్నాడని విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమానికి కనీసం నిధులు కేటాయించక పోవడంపై ఇప్పటికైనా రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టుల సంఘాలు ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళన చేసేందుకు ఐక్యమ వ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులను కోరారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీల సంక్షే మానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కేసీఆర్, మైనారిటీ గురుకులాలు, కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధిని విస్మరిస్తుందని రెండేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షే మానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటనకు రైతుల కోసం బస్సుల ఏర్పాటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా పర్యటన చేయనున్నారు. ఈ సందర్భంగా నర్మెట్ట గ్రామంలో సుమారు 300 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు. అలాగే, అదే వేదికపై ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించబడుతుంది. రైతులకు ఎకరానికి 6000 రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందజేయబడుతుంది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రైతులు పాల్గొనుటకు ఉచిత బస్సు రవాణా సదుపాయం కల్పించ బడింది. జగిత్యాల కలెక్టరేట్ నుండి ఒక బస్ ఏర్పాటు చేయగా ఇంచార్జి నరేష్ ఫోన్ 7995965365. మల్లాపూర్ మండలం ముత్యంపేట రైతు వేదిక ఇంచార్జి భౌమేశ్వర్, ఫోన్ 8977769395. ధర్మపురి వ్యవసాయ కార్యాలయం, ధర్మపురి ఇంచార్జి అజయ్ ఫోన్: 9985239339 ఏర్పాటు చేశారు. ఈ బస్సులు ఉదయం 8 గంటలకు బయలుదేరుతాయి. ప్రయా ణించే రైతులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం రాత్రి భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయబడింది. జగిత్యాల జిల్లా రైతులు తమ గ్రామ సర్పంచ్ లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకొని, ఈ కార్యక్రమంలో పాల్గొనవల సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు

## మజీద్ కి ఎల్ఈడీ లైట్లు అందజేసిన దాసరి శివ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగం పేట లోని మజీద్ పరిస రాలు చీకటిగా ఉన్నా యని స్థానిక ముస్లిం పెద్దలు కాంగ్రెస్ నాయ



కుడు దాసరి శివ దృష్టికి తీసుకురాగా అధిక సామర్థ్యం కలిగిన ఎల్ఈడీ లైట్లను శనివా రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ, రుద్రవేణ మల్లేష్, ఊదరి రమేష్, కుంట బక్కయ్య, అనవేన రాయమల్లు, దుర్గి కొమురయ్య, బర్పటి కొమురయ్య, దాసరి శ్రీనివాస్, గుడెల్లి సురేష్, అనవేన మల్లయ్య, రేగ్గల భరత్, కోరకొప్పుల ప్రేమ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని మీద కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని గని మేనేజర్ హస్తి పెంచలయ్య కు సిఐటియు నాయకులు కార్మికుల సంతకాలతో



కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించి కార్మికులకు ప్రశాంత పని వాతావరణం కల్పించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఎం.వెంకటే శ్వర్లు, కె.వేణుగోపాల్, ఏం.సదానందం, ఫిట్ సెక్రటరీ దేవర రవికుమార్, ప్రవీణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

-మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ పార్టీ బలోపేతమే మా ప్రథమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటా మని పెద్దపల్లి జిల్లా కమిటీ లో ఇటీవల నియమితులైన పెద్దపల్లి జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు శివ శంకరయ్య పేర్కొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గాండ్ల మోహన్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జూలపల్లి కి చెందిన శివ శంకరయ్య ను నియమించినందుకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది . రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిద్దిల్ల శీను బాబు కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి సన్మాన గ్రహీతలు కృతజ్ఞ తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, మత్స్య శాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బొంపల్లి రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, సిద్దిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనాల సత్యం, అన్నవేని లక్ష్మీరాజం, కమాన్ పూర్ వార్డ్ మెంబర్స్ మెరుగు కుమార్, తోటి రాజ్ కుమార్, కమ్మగోని అనిల్, మాజీ ఉప సర్పంచ్ బొజ్జ సాగర్, పాల్గొన్నారు.

## రంజన్ వేడుకల్లో మాజీ సర్పంచ్

**సూర్య మెట్‌పల్లి**

వెంకట్రావ్ పేట్ మాజీ సర్పంచ్, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగ రెడ్డి



శనివా రం జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఏశాల శేఖర్ రెడ్డి, బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోనీ బాల య్య, మేడిపల్లి యాదవ సంఘం ప్రతినిధి గుండెల రాజన్న, ఆరపేట మున్నూరు కాపు సంఘం ప్రతినిధి బాజిరెడ్డి గంగారం, కాంగ్రెస్ నేత పొట్ట ప్రేమ్, పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని పలు గ్రామాల్లో మృతి చెందిన వ్యక్తుల కుటుం బాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.మూటపల్లి



గ్రామ వాస్తవ్యులు పంచాయతీ రాజ్ సీనియర్ అసిస్టెంట్ ఇమ్మనేని వెంకటేశ్వర రావు తల్లి సత్తెమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యుల ను,రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గుర్రాల వేణు తల్లి అనసూయ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు.అలాగే కుర్మపల్లి గ్రామానికి చెందిన నాయకులు పుల్ల గంగారెడ్డి,కొమురయ్య ల తల్లి లింగమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట రాయికల్ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వ హించుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెలపొడుపు కనిపిం చడంతో రంజాన్ ఉపవాసాలు విరమించుకున్నారు. కమాన్ పూర్



మండల కేంద్రంలోని ఈద్గా వద్ద కు నూతన వస్త్రాలు ధరించి కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పీరా పల్లి గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజును ఈద్గా వద్ద చేశారు. రంజాన్ విశిష్టత గురించి మత గురువులు షోయబ్ ఆలం ఫెరోజ్ ఆలం వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసి ఆప్తులకు మిత్రులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో రఫీక్ అహ్మద్ ఖాన్,ఖాలీక్ , వహాబ్,షౌకత్ ఖాన్, మెహరాజ్ ఖాన్, లల్లు, ఉప సర్పంచ్ రఫీ సోహెల్, ముకీద్ సెట్, ఇజాద్ ఖాన్, మథిన్ ఖాన్, జలీల్, పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**

మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన జరుపుల రమేష్ (46) శనివారం ఉరివేసుకుని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకా రం. మృతుడు రమేష్ కు ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్యతో వెంకట్రావుపేట్ లోనే నివాసం వుంటున్నాడు. రమేష్ కి మతి స్థిమితం సరిగా లేక గతంలో ఎర్రగడ్డ ఆసుపత్రిలో సైకియాట్రిక్ ట్రీట్మెంట్ తీసుకుని ఇటీవలనే ఇంటికి వచ్చాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో



బాధపడుతున్న రమేష్ శనివారం వెంకట్రావుపేట్ గ్రామ శివారులోని ఎల్లాల ప్రభాకర్ రెడ్డి తోటలో మామిడి చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి జరుపుల గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రామగుండం ఏరియా–1లో బొగ్గు రవాణా రికార్డుల పరంపర

**-పది రోజుల ముందుగానే లక్ష్య సాధన -122 శాతం వృద్ధిరేటుతో దూసుకెళ్తున్న జిడికె-1 సిహెచ్‌పి**

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి కాలరీస్ పరిధిలోని రామగుండం ఏరియా-1 సిహెచ్‌పి మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ప్రారంభం నాటి నుండి 2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదు చేసిన 1322 బొగ్గు రేక్‌ల ద్వారా 51.84 లక్షల టన్నుల రవాణా రికార్డును అధిగమిస్తూ, ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో పది రోజుల ముందు గానే 1323 రేక్‌ల ద్వారా 51.92 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించి రికార్డు బ్రేక్ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మొత్తం 1375 రేక్‌ల రవాణాతో 122 శాతం వృద్ధిరే టును నమోదు చేస్తూ సంస్థ ను అభివృద్ధి దిశ వైపు నడిపిస్తోంది. అదేవిధంగా సంస్థ విధించిన కోల్ లింకేజి లక్ష్యం 30.57 లక్షల టన్నులను



నాలుగు నెలల ముందుగానే, నవంబర్ 2025 లోనే సాధించడం గమనార్హం. నెలవారీగా 135 రేక్‌ల రికార్డు స్థాయి రవాణాను డిసెంబర్, జనవరి నెలల్లో కొనసాగించడం మరో విశేషం. సాధారణంగా ఒక రేక్ బొగ్గు రవాణాకు 3 గంటల సమయం పడుతుండగా, జిడికె-1 సిహెచ్‌పిలో సుమారు 2 గంటలలోపు రవాణా పూర్తి చేయడం అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషికి నిదర్శనం. సింగరేణి ఉన్నతాధికారుల, ఏరియా జీఎం డీ.లలిత్ కుమార్ ప్రోత్సాహం, రైల్వే శాఖతో సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అన్ని ఏరియాల గనుల నుండి సమన్వయంతో బొగ్గు రవాణా నిర్వహించడంతో రైల్వే రేక్‌ల లోడింగ్‌లో ఎలా ంటి ఆలస్యం లేకుండా, అపరాధ రుసుములు కూడా పూర్తిగా తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో రక్షణ, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సంస్థ పురోగతికి అంద రూ కృషి చేయాలని సూచించారు. బొగ్గు రవాణాలో కృషి చేసిన ప్రతి కార్మికునికి అభినందనలు తెలిపారు.

# ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**- CPM పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్**

**సూర్య జమ్మికుంట**
సిపిఎం నాయకులు శనివారం జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో ఉపాధి కార్మికుల పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేద వ్యవసాయ కూలీలకు గ్యారంటీ పని భద్రత అయినటువంటి ఉపాధిహామీ చట్టాన్ని ప్రతి యేట బడ్జెట్లో కోతలు పెట్టి నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయని కరపత్రాలు పంపిణీ చేసి కార్మికులకు వివరించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వివిజి రాంజీ అనే



పేరుతో ఇరువై ఐదు రోజులు పని దినాలు పెం చినట్లు, ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటు ంది,కానీ అంతర్గతంగా నిధులు కోత పెట్టి, గతంలో కేంద్రమే 90% నిధులు చెల్లించేదని దానిని తగ్గించి 60% శాతానికి కుదించిందని రాష్ట్ర ప్రభుత్వాల మీద 40% చెల్లించాలని భారం మోపడం వెనుక, రానున్న రోజుల్లో ఈ యొక్క పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతుందని, ఆరోపించారు. ఒకపక్క పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో గ్రామీణ ప్రాంత పేద ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని, పేదరికం పెరిగి పోతుందని ఆర్థిక అసమానతలు ఏర్పడ్డాయని, దానికి తగ్గట్లుగా పని దినాలు పెంచి, కనీస కూలీ 600 కు పెంచాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కన్నాం సదానందం, గ్రామ కమిటీ సభ్యులు వేముల సత్యం లు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**- శ్రీరాముల సంజన**

**సూర్య సిరిసిల్ల టౌన్**
రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందంటూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యం లో సిరిసిల్ల



పట్టణంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ లు,రియంబర్స్మెంట్లు వస్తాయని ఎదురు చూస్తే ప్రభుత్వం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుందని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యారంగా నికి 30% ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మర్చిపోయిన పరిస్థితి ఉందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్న పరిస్థితి ఏర్పడిందని,సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఎలాంటి ప్రస్తావన తీసుకు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు.తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలని వరు డిమైడ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేవతి, శ్రావ్య,శరణ్య,విక్రమ్,మనోజ్,సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేయాలి

**సూర్య, తంగళ్లపల్లి**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సెస్ కార్యాలయం విద్యుత్ పరికరాల ధరల పట్టిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ధరల పట్టిక



లేకపోవడంతో కొందరు అధికారులు ప్రజల వద్ద నుంచి ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. పై అధికారులు స్పందించి విద్యుత్ పరికరాల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావును వివరణ కోరగా త్వరలోనే ధరల పట్టికను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**సూర్య,రాయికల్**
పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరు లను కలిసి మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజే



శారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనల అనంతరం వారిని ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు,దాతృత్వానికి సోదరభావానికి ప్రతీక అని,మనమందరం కలిసిమెలిసి ఉండటమే మన సమాజ గొప్పతనమని పేర్కొన్నారు. మైనా రిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కౌన్సిల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నాయకులు తురగా శ్రీధర్ రెడ్డి,భూమేష్, బత్తిని భూమయ్య,ముజాఫర్,మున్ను,సోహెల్,షాకీర్, అప్సర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘంకు ఆర్థిక సహకారం

**సూర్య, రాయికల్**
జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీమిత్ర హాస్పిటల్ డాక్టర్ వాసాల శ్రీధర్ తమ స్వగ్రా మమైన భూపతిపూర్ పద్మశాలి సేవాసంఘ అభివృద్ధికై



వాళ్ళ నాన్న స్వర్గీయ వాసాల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం తన వంతు సహకారంగా లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు.డాక్టర్ శ్రీధర్ కి పద్మశాలి సేవా సంఘం సభ్యులు ధన్యవాదములు ఖీఫ్ట్రవతీ'ం అభినందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు కటుకం సతీశ్,తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,సంఘ పెద్దమనుషులు మామిడాల నర్సయ్య,బోగ సత్తయ్య,వాసాల రమేష్, బండి గంగాధర్,కటుకం భూమనందం,వాసాల రాములు,బోగ లక్ష్మీనారాయణ, జక్కుల రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు

# నీటిని పొదుపుగా వాడుకోవాలి

**- 11వార్డ్ లో బోరు మోటార్ ప్రారంభించిన సర్పంచ్ మల్లుగారి పద్మ**

**సూర్య గంభీరావుపేట**
ఎండాకాలం కావడంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ కోరారు. 11వ వార్డు మార్కండేయ దేవాలయం పరిధి కాలనిలో నీటి కొరత ఉన్న దని కాలనీవాసులు నీటి సమస్యను పరిష్కరించాలని కోరగా వార్డు సభ్యులు దేవసాని కృష్ణ సర్పంచ్



దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి నిరుపయోగంలో ఉన్న బోరు బావిలో గ్రామపంచాయతీ నిధులతో మోటార్ పంపుసెటును ఏర్పాటు చేసి కాలనీవాసులకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ.. ఎండాకాలం కావడంతో ప్రజలు నీటిని పొదు పుగా వాడుకోవాలని సూచించారు. కాలనీలో నీటి కష్టాలు తీర్చినందుకు సర్పంచ్ పద్మ, వార్డ్ సభ్యులు కృష్ణ, కార్యదర్శి వినీల్ రెడ్డిలకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి

**- గంభీరావుపేట లో ఘనంగా రంజాన్ వేడుకలు**

**- భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు**

**- రంజాన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని**

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు ముస్లీం లు చేరుకొని భక్తిశ్రద్ధలతో నమాజ్



చేసి ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యత తక్వా, సహనం సోదర భావం గురించి వివరించారు.రంజాన్ మాసావు ఆధ్యాత్మిక విలువలను జీవితంలో కొనసాగించాలని ముస్లింలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేని తన స్వగ్రామమైన గంభీరావు పేటకు వచ్చి ఈద్ నమాజ్ లో పాల్గొని మాట్లాడారు. మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కొరకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.ప్రజలను ఐక్యతను పెంపొందించుకోవాలని, సామాజిక సహర్దతను బలోపేతం చేయాలని, కోరారు. నమాజ్ అనంతరం దేశం సమాజం శాంతి భద్రత అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జెమ్ కో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**
అడ్రియాల గనిలోని జెమ్ కో కంపెనీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జెమ్ కో లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, ఈపీఎఫ్ సంబంధిత సమస్యలు, అలాగే ప్రతి సంవత్సరం అమలు చేయాల్సిన వేతన పెంపు ఇవ్వకపోవడం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం జెమ్ కో ఆఫీస్ ఎదుట ప్రారంభమైన ఈ నిరసన కార్యక్రమం సాయంత్రం వరకు కొనసా గింది. అనంతరం సాయంత్రం ఆర్జీ-3, ఏపిఎ జిఎం కార్యాలయంలో సంబంధిత అధికారులను ఐఎన్టియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులతో కలిసి అధికారుల ముందు సమస్యలను వివరంగా వినిపించారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ--3 ఏరియా ఇంచార్జి మబ్బు శంకర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్, రీజియన్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణ మంచి నీళ్ల బావి ఈద్గా వద్ద, ఖిల్లా లో ముస్లిం లను ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ లు పట్టణ నాయకులు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని సిరిసిల్ల పట్టణంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు.ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఒకరినొక ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు అత్యంత ఉత్సాహంగా పవిత్రంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష పాటించి నెలవంకతో రంజాన్ వేడుకలకు సిద్ధమయ్యారు. దుబాయ్ లాంటి ఇతర దేశాల్లో నిన్నటి రోజు వేడుకలు జరుగగా భారత దేశ వ్యాప్తంగా శనివారం ఈ వేడుకలు జరిగాయి.సిరిసిల్లాలోని ముస్లిం సోదరులు సాయి నగర్ ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.మత పెద్ద మౌలానా కురాన్ చదవగా ముస్లింలు శ్రద్ధతో విన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తదనంతరం మహమ్మద్ ప్రవక్త పుట్టిన మక్కా ప్రాంతాన్ని త్వరలో సందర్శించే వారిని పూల మాలలు సాల్వలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు శమీ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని అన్నారు.పార్టీలకు అతీతంగా ముస్లింల అభ్యున్నతి కోసం ప్రతి



ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం ల ప్రార్ధనల అనంతరం పలువురు ప్రజాప్రతి నిధులు ఇదిగా వద్దకు చేరుకొని ముస్లింలను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముస్లింలు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు, అతిథుల ను ఆహ్వానించి భోజన తాంబూలాలని అందించారు.

# చేనేతల మహాధర్నాను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

చేనేత-పవర్లూమ్ సమస్యలపై మార్చి 25న హైదరాబాదులో జరిగే మహాధర్నాను విజయ వంతం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని శనివారం సిరిసిల్ల సిఐటియు నాయకులు ఆవిష్కరించారు.బి.వై.నగర్ లోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్,సీఐటీయూ జిల్లా కార్యాల యంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూని యన్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత -పవర్లూమ్ సమస్యలపై మార్చి 25న హైదరా బాద్లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత-పవర్లూమ్ వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి,కార్మికుల సంక్షేమానికి సంబంధించి



వివిధ పథకాల అమలు కోసం ప్రభుత్వం బడ్జెట్ లో చేనేత రంగానికి 2వేల కోట్ల రూపాయలు, పవర్లూమ్ రంగానికి 2వేల కోట్ల రూపాయలను కేటాయించాలని,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కలను కలిసి విన్నవించి నప్పటికీ బడ్జెట్ లో కేవలం 258 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి నేతన్నలకు అన్యాయం చేసిందన్నా రు.పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు జరగాలన్న ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదని రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో పవర్లూమ్ రంగానికి బడ్జెట్ పెంచి కేటాయించాలని పలు డిమాండ్లతో మార్చి 25 బుధవారం రోజున హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాధర్నా లో రాష్ట్రం నలుమూలల నుండి చేనేత - పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారని ఇట్టి ధర్నా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత-పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన అన్ని విభాగాల కార్మికులు,ఆసాములు, యజమాను లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ సిఐటియు యూనియన్ జిల్లా నాయకులు సిరిమల్ల సత్యం,బెజుగం సురేష్,ఒగ్గు గణేష్,సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే గ్రామలాభివృద్ధి సాధ్యం

### - మండల అధ్యక్షుడు మిర్యాల్కార్ బాలాజీ

**సూర్య కోనరావుపేట**




బిజెపి పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్కార్ బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడు తూ.... గ్రామాల అభివృద్ధి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.1.57 కోట్ల నిధులు మంజూరు చేయడం చేయడం జరిగింద న్నారు.ఈ నిధులతో గ్రామపంచా యతీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల పనులు చేపట్ట డం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొ న్నారు.కొలనూరు, ధర్మారం గ్రామాలకు తలా రూ.20 లక్షలు గ్రామపం చాయతీ భవనాల నిర్మాణానికి, సీసీ రోడ్లకు రూ.5 లక్షలు, డ్రైనేజ్ పను లకు రూ.5 లక్షలు, పల్లీ ముక్త గ్రామపంచాయతీ, అజ్మీరా తండా, కమ్మరి పేట తండా, సేవాలాల్ తండాలకు రూ.20 లక్షలు, వట్టిమల్ల ఎంపీపీ ఎస్కు రూ.2 లక్షల నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావు,జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, మండల కోశాధికారి మైలారం వెంకటేష్, బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్, సీనియర్ నాయకులు జింక వెంకటి,మోత్కు మోహన్, యశోద రాజు , బైరగోని శ్రీను ,కడర్ల వికాస్, మల్లెబోయిన విజయ్,పిల్లి వెంకటి ,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగాధరలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు

### - చిన్న ఆచంపల్లి ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు

**గంగాధర**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చిన్న ఆచంపల్లి గ్రామంలో రంజాన్ వేడుకలను శనివారం గ్రామంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నెలరోజుల ఉపవాస దీక్షలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్న ఆచంపల్లి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం నుండి గర్షకుర్తి విలాసాగర్, పెద్ద ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి, గట్టుబుత్కూర్ ఈ ఐదు గ్రామాల ముస్లింలు రంజాన్ బక్రీద్ పండుగలకు ఈ ఈద్గా వద్దనే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తామని తెలిపారు. పూర్వపు ఈద్గా శిథిలావస్థకు చేరుకోగా ఆ ఈద్గా వెనకాలే నూతన ఈద్గాను నిర్మించామని అన్నారు. భవిష్యత్తులో అదే విధంగా ఈ ఈద్గా వద్ద ప్రార్ధనలు నిర్వహిస్తామని తెలిపారు.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్ద ఇమామ్ బిలాల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ అంటేనే ముస్లింలకు అతిపెద్ద గొప్ప పండుగని ముస్లింలు నెలరోజులు ఉపవాస దీక్షలు నిర్వహించి ఈరోజు రంజాన్ పండుగను ముస్లింలు చాలా సంతోషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా నూతన ఈద్గాలో ప్రార్ధనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న ఆచంపల్లి పెద్ద ఆచంపల్లి గట్టుబూత్కూరు గర్షకుర్తి విలాసాగర్ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

# 24వ తేదీన వారసంత వేలం

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీకి సంబంధించి 2026 - 27వ సంవత్సరానికి గాను వారసంత వేలం వేస్తున్నట్లు సర్పంచ్ చిందం మహేష్, పంచాయతీ సెక్రటరీ భూక్యా ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 24వ తేదీన ఉదయం: 10:30 గంటలకు బహిరంగ వేలం నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. కావున వేలం లో పాల్గొనే వారు షరతులు, నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా ( 01.04.2026 నుంచి 31.03.2027 వరకు) అమలులో ఉండును. వేలంకు డిపాజిట్ వారసంత రూ.15000/- గ్రామ పంచాయతీ కార్యదర్శి పన్నూరు పేరున డిడి లేదా నగదు ను వేలంకు గంట ముందు అందజేసిన వారు మాత్రమే వేలంపాట లో పాల్గొనుటకు హక్కు ఉంటుందని తెలిపారు. కారణం చూపకుండా వేలం వాయిదా వేయడం, రద్దు చేసే అధికారం కార్యనిర్వహణ అధికారి కి ఉంటుందని తెలిపారు. వారసంతలో వసూలు చేసే రుసుము కు సంబంధించి చిట్టీల బుక్ ప్రింటింగ్ చేయించి గ్రామ పంచాయతీ నుంచి ఆమోద ముద్ర పొంది ఉన్నవి మాత్రమే ఇవ్వాలని సూచించారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



నిరుపేదలకు సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ సర్కార్ సాకారం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివా స్, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సిరిసిల్ల పట్టణంలోని 24వ వార్డులో గుండేటి అఖిల కరుణాకర్ల ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహప్రవేశం చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. లబ్ధిదారులకు చీరను బహుమతిగా అందించి శుభాకా ంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు.మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిందని గుర్తు చేశారు.సిరిసిల్ల పట్టణంలో సుమారు 2000 ఇంటి నిర్మాణానికి అనుమతులు వచ్చాయని, నిర్మాణాలని చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య శివప్రసాద్,ఎదురుగట్ల వనిత, అకెని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తు వినియోగించుకోవాలి

### - క్లబ్బులో సోలార్ సిస్టం ఏర్పాటు అభినందనీయం

### - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రకృతి ప్రసాదించిన సూర్య రష్మితో తయారయ్యి విద్యుత్తు వాడకం వల్ల ఆర్థిక, సాంప్రదాయ ప్రకృతి వనరుల పై భారం తగ్గుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల క్లబ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి లో భారత దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. ప్రారంభించిన సోలార్ ప్యానెల్ తో 14 లక్షలతో 40 కోలో వాట్ ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. సోలార్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన క్లబ్ సభ్యులకు అభినందనలు అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉంటారు.ప్రజలు ప్రకృతి ప్రసాదించిన సూర్యరష్మీ తో వచ్చే విద్యుత్ వినియోగాన్ని ఉపయోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,క్లబ్ సెక్రటరీ ముస్కు రాంగోపాల్ రెడ్డి,గట్టు సతీష్,కౌన్సిలర్ మమత రామకృష్ణారెడ్డి,క్లబ్ సభ్యులు,కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్లో రంజాన్ వేడుకలు ఘనంగా

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు దూళికట్ట, ముప్పిరి తోట, సుల్తాన్పూర్ గ్రామాల పరిధిలోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు- ఎండుతున్న వరి పొలాలు

**- ఉల్లంపల్లిలో ఎండిన వరి పొలాల్లో పశువులను మేపుతున్న రైతులు**
**- ఓటు బ్యాంకుగా రైతులను వాడుకుంటున్న నేతలు**
**- కాలువలు లేక... సాగునీరందక ప్రతిసారి రైతుల విలవిల**

**సూర్య చిగురుమామిడి**





అడుగంటిన భూగర్భ జలాల వల్ల యాసంగి వరి పంటలు భారీగా ఎండిపోతున్నాయి.చేతికి అందాల్సిన పంట కళ్లముందే ఎండిపోవడంతో, నిస్సహాయులైన రైతులు ఎండిన పొలాల్లో పశువులను వదిలేస్తున్నారు.మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలోని రైతులు ఎక్కువ సంఖ్యలో బోర్లు, బావులపై ఆధారపడి పంటలు వరి పంట,మొక్కజొన్న పంటలను వేస్తుంటారు. చెరువులు,బోర్లు ఎండిపోవడం వల్ల పంటలకు చివరి దశలో నీరు అందడం కష్టంగా మారింది. వేరే దారి లేక రైతులు ఎండిన వరి చేనులో పశువులను మేతకు వదులుతున్నారు.భారీ పెట్టుబడులు పెట్టిన రైతులు,పంట నష్టంతో కంటతడి పెడుతున్నారు.పంట కోతకు వచ్చే సమయంలో నీరు అందకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు తీవ్ర ఆందోళనల చెందుతున్నారు.పొట్ట దశలో ఉన్న వరి పంటలకు ఎలాగైనా సాగునీరు అందించాలనే లక్ష్యంతో కొంతమంది రైతులు బావుల్లో పుడుకతీతలు తీస్తుండగా,మరి కొంతమంది రైతులు అప్పులు చేసి బావులను తవ్వుతున్నారు.సమృద్ధిగా వర్షాలు కురిసినప్పటికీ చెరువులు,కుంటల్లో,బావుల్లో నీళ్లను చూసి సంతోషపడి ఆశగా పంటలను సాగు చేస్తే చేతికొచ్చే సమయంలో నీళ్లు అందక ఎండిపోతున్నాయి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన అమ్రాజ్ మల్లయ్య,సమ్మయ్య ఇద్దరు అన్నదమ్ములు 5ఎకరాల్లో బోరు బావులపై ఆధారపడి వరి పంటను సాగు చేశారు.తీరా పొట్ట దశకు వచ్చే సమయంలో ఇప్పటికే మూడు ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోవడంతో పాటు మరో రెండు ఎకరాలు ఎండిపోయేందుకు సిద్ధంగా ఉందని తల్లడిల్లారు.పత్తెం పవన్ కుమార్ కు చెందిన ఎకరం వరి పంట, బల్లు సుధాకర్ కు చెందిన వరి పంట,పత్తెం సుమన్ కు చెందిన ఎకరంన్నర వరి పంట,పత్తెం సమ్మయ్య తండ్రి రామయ్యకు చెందిన వరి పంట సాగునీరు లేకపోవడంతో ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం సాగునీరు అందక పంట పొలాలు ఎండుతూనే ఉన్నాయని,ఎన్ని ప్రభుత్వాలు మారినా తమకు కాలువాలు లేక సాగునీరు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి నష్టపోతున్నామె తప్ప ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమయ్యాయని రైతులు దీనంగా చెబుతున్నారు. రైతులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నారే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు.

## రమనీయం ఉమామహేశ్వర కళ్యాణం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ మా ఆధ్వర్యంలో శనివారం శ్రీ ఉమామహేశ్వర కళ్యాణం అంగరం గ వైభవంగా జరిగింది. గత 33 ఏళ్లుగా నిర్విరామంగా వైబోవోపే తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం పుణ్యహవచనం తో ప్రారంభమై అమ్మవారి అభిషేకం, హోమం కుంకుమ పూజ కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఉమామహేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై పురవీధుల గుండా దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కళ్యాణ మహోత్సవానికి సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగా సంబరాలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష (రోజా) ముగించుకొని చంద్ర దర్శనంతో రంజాన్ పండుగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముస్లిం మత పెద్దలు ఖురాన్ చదివి వినిపించగా ముస్లిం పరస్పరం ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈద్గా వద్ద బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు క్రిష్ణ రెడ్డి, సర్పంచ్ ఎలగందుల నర్సింలు ముస్లింలతో కలిసి పండుగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు.

## విలాసాగర్ గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య బోయినపల్లి**

విలాసాగర్ గ్రామంలో ఘనంగా రంజాన్ వేడు కలు సామ రస్యానికి నిలువెత్తు నిదర్శ నంగా విలాసాగర్ గ్రామంలో రంజాన్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ పవిత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ముస్లిం సోద రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనకయ్యని ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. గ్రామంలో స్నేహభావం, ఐక్యతను మరింత బలపరిచిన ఈ వేడుకలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచాయి.

## విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

**సూర్య కరీంనగర్**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు విమర్శించారు. విద్యకు కేవలం 8 శాతం నిధులు కేటాయించడం తగదని అన్నారు.

## ఘనంగా ఈదుల్-ఫితర్ వేడుకలు

**సూర్య కరీంనగర్**

ముస్లిం ప్రజలు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను కరీంనగర్ జిల్లా అంతటా శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండే, ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాలు, మసీదు లకు ప్రార్థనలు చేయడానికి వెళ్లడం కనిపించింది. సలేహ్ నగర్, చింతకుంట, వన్ టౌన్ ముందు ఈద్గా, సిరిసిల్ల బైపాస్ రోడ్డు, ఈద్గాలలో చాలా మంది ముస్లింలు ఆడంబరంగా, ఆనందంగా ప్రార్థనలు చేయడం కనిపించింది.ముస్లిం సోదరులను పలకరించడానికి అన్ని వర్గాల ప్రజలు రావడంతో పండుగ మొత్తం సామూహిక, స్నేహపూ ర్వక వాతావరణం నెలకొంది. నమాజ్ కార్యక్రమం తర్వాత, చాలామంది ముస్లింలు స్వీట్లు పంచుకున్నారు.నగరంలోని ఈద్గాలలో ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) ప్రార్థనలకు సంబంధించి ట్రాఫిక్‌ను సరైన నియంత్రణకు వీలు గా ఏర్పాటు చేశారు.

## ఇంటి వద్దకే ముత్యాల తలంబ్రాలు

**సూర్య కరీంనగర్**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణమునకు ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలు టిజిఎస్ ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా మీ ఇంటి వద్దకే ఇట్టికార్యక్రమాన్ని గత పది రోజులుగా విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ తలంబ్రాలను బుకింగ్ చేసుకొని వారు కరీంనగర్ బస్టాండ్ లోని లాజిస్టిక్స్ కౌంటర్ 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుంది. కౌంటర్‌కు రానివారు 9154298561, 9154298581 నెంబర్లకు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవచ్చు. బుకింగ్ అయిన రిసిప్టును వాట్సప్ ద్వారా మీకు పంపిస్తారు అని వెంకటనారాయణ ATM(L),జి.రాజు (RME), ఎన్.అన్వేష్ (DME) ఒక ప్రకటనలో తెలిపినారు.

## పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం

**సూర్య కరీంనగర్**

పట్టణంలో పారిశుధ్య కార్మికులు అందించే సేవలు వెలకట్టలేని వని, వారు అంకిత భావంతో పనిచేస్తేనే పట్టణం ఆరోగ్యంగా,పరిశుభ్రంగా ఉంటాయని నగర 65వ డివిజన్ కార్పొరేటర్ మోసిన్ మొహియోద్దీన్ అన్నారు. శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఈద్ తోఫాలతో పాటు ఘనంగా సన్మాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా మోసిన్ మొహియోద్దీన్ మాట్లాడుతూ ఎండనక, వాననక పట్టణంలో శుభ్రం చేసే కార్మికుల శ్రమను గుర్తించి, వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పట్టణంలో పరిశుభ్రత వెల్లివిరియడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, ప్రజల ఆరోగ్యంలో కార్మికుల పాత్ర కీలకమని కొనియాడారు.అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అసద్, మన్నాన్, యువత పాల్గొన్నారు.

## భీమా డబ్బులు అందజేయడం

**సూర్య తిమ్మాపూర్ 10**



21/03/2026 రోజున, శ్రీ వీరాంజనేయ పురుషులు పొదుపు సంఘం గట్టుదుద్దెనపల్లి-2సంఘం సభ్యుడు ఐన గడ్డి రవి, ప్రవేశ సంఖ్య 300, ఇటీవల కాలంలో స్వర్గస్తులైనందున వారి నామిని రేణుక (భార్య)కి భీమా డబ్బులు అందజేయడం జరిగినది.

మొత్తం నియమిత పొదుపులు :10,500 /-, బోనస్ : 1552/-,బోనస్ పై వడ్డీ: 481/-,సామూహిక నిధి 1 క్లైమ్ : 35,000/-,సామూహిక నిధి 2 క్లైమ్ : 35,000/-,అభయ నిధి విపత్సహాయ నిధి : 10,000/-

**మొత్తం: 92,533/- రూపాయలు**

అలాగే జన్నవరం ప్రవీణ్ సభ్యత్వ సంఖ్య 286 నామిని తల్లి(దేవేంద్ర) నియమిత పొదుపులు 10800/- రూపాయలు,బోనస్:1711,బోనస్ పై వడ్డీ: 410,సామూహిక నిధి 1 క్లైమ్:35000,సామూహిక నిధి 2 క్లైమ్:35000,అభయ నిధి విపత్సహాయ నిధి : 10,000/-

**మొత్తం: 92921/- రూపాయలు**

గొర్రెంకల చిన్నఏలయ్య సభ్యత్వ సంఖ్య 4నామిని బార్య (స్వరూప) నియమిత పొదుపులు 15,300/- రూపాయలు,బోనస్:4324,బోనస్ పై వడ్డీ: 718,సామూహిక నిధి 1 క్లైమ్:35000,సామూహిక నిధి 2 క్లైమ్: 35000,అభయ నిధి విపత్సహాయ నిధి:10,000/-,అతని అప్పు రూ 27,501. **మొత్తం: 72,541/- రూపాయలు** అందజేయడమైనది.

సమితి అధ్యక్షుడు మాదన వీరయ్య, సంఘం అధ్యక్షుడు గట్టు నాగయ్య మరియు సంఘం పాలకవర్గం సభ్యులు గణకుల సమక్షంలో ఇవ్వడం జరిగినది.





## రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ ఏక్బాల్ విందు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ 06 :**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ ఏక్బాల్ ఘనంగా విందు ఏర్పాటు చేశారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొల్పడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, మత్యశాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి, ఏఎంసి డైరెక్టర్ దాసరి గట్టయ్య, మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, గౌడ సంఘం అధ్యక్షుడు నవ్వునూరి నర్సయ్య, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ భూపెల్లి రాజయ్య, బోనాల సత్యం, ఇనగంటి ప్రభాకర్ రావు, ఇనగంటి మురళీధర్ రావు, గర్రెపల్లి వెంకన్న, మల్యాల చిన్న తిరుపతి, సాట్ల గట్టయ్య, కోలేటి శివ, తదితరులు పాల్గొన్నారు.